మన ప్రజావాణి
manaprajavaani.net
Follow us on :
సమగ్ర తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న
మన ప్రజావాణి, మన ప్రజావాణి NEWS TV కు
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేఖరులు కావలెను.
( అనుభవం గల వారికి ప్రాధాన్యత )
మన ప్రజావాణి | మన ప్రజావాణి NEWS TV
Ph: 9440032006

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 260 | గురువారం, సెప్టెంబర్ 18 ,2025, | పేజీలు -12 | వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

- ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం
- మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ



**భోపాల్, సెప్టెంబర్ 17 :**నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహి స్తున్నాం అని మోదీ అన్నారు.

మిగతాది 2లో...

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

- ‘తెలంగాణ రాజ్యాధికార పార్టీ’ (టీఆర్పీ)గా నామకరణం
- పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న
- అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం
- ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం

2లో.



# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

- పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం
- అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న సీఎం



**హైదరాబాద్ సెప్టెంబర్ 17:**పజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు

మిగతా 2లో...



# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..

- అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్



**హైదరాబాద్ సెప్టెంబర్ 17:** తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు.

మిగతా 2లో...



# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

## తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



- దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం
- నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం

**హైదరాబాద్ సెప్టెంబర్ 17:**నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం.

మిగతాది 2లో...



## తెలంగాణ చరిత్రను బిజెపి

# వక్రీకరిస్తోంది: కవిత

**హైదరాబాద్ సెప్టెంబర్ 17:** తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. తెలంగా ణ జాగృతి కార్యాలయంలో విలీన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఎంఎల్‌సి కవిత ఆవిష్కరించారు.కవిత మీడియాతో మాట్లాడారు. 17 తెలంగాణ విలీన దినోత్సవమేనని స్పష్టం చేశారు. ఫెడరల్ స్ఫూర్తికి ఎప్పటికీ బిజెపి వ్యతిరేకం కాదని, మతవిద్వేషాలను బిజెపి రెచ్చగొడుతోందని విమర్శిం చారు. తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీపై ప్రేమ లేకపోతే దుష్ప్రచారం ఆపాలని బిజెపి నేతలకు చురకలంటించారు. కేంద్రానికి సీఎం లేఖ రాయాలని సూచించారు. ఇతర రాష్ట్రాలో విమోచన దినోత్స వాలు బిజెపి వాళ్లు చేశారా? అని ప్రశ్నించారు.

## 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల

# పెట్టుబడులు

- చంద్రబాబు కృషి వల్లనేపెట్టుబడుల రాక
- యూకే బిజినెస్ ఫోరమ్ కార్యక్రమంలో లోకేశ్

**లండన్,సెప్టెంబర్17:** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు.



# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు.




మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.

# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ- పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్ధాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..



(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపుని చ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళు లర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలు పెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

## 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం

## పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న

## అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం

## ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం

**హైదరాబాద్ సెప్టెంబర్ 17:** తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చి నట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ కృష్ణా హొటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేం దుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమిం చారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తు న్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్య ప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవ ల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

## గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడే ఎందుకు

## పేదలకు వైద్యం ఆపడం సరికాదు

## ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర,పొన్నం సూచన

**/హైదరాబాద్ సెప్టెంబర్ 17:** రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యా రోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందు కు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు- ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవ డంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు- చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంత రాయం కలగదని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు- ప్రైవేటు- ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు- చెల్లించినట్లు- తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటు-న నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటు-న రూ.75 కోట్లు- చెల్లించినట్లు- చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపు లు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.10 0 కోట్లు- విడు దల చేసినట్లు- చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినం దున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

# 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు- వివరించారు. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు- చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం అన్నారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు-కాబోతోంది. విశాఖలో డేటా సిటీ- నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నామని లోకేశ్ వివరించారు

# పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం: రేవంత్

**/హైదరాబాద్ సెప్టెంబర్ 17:** విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల

# కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్: ఒక కల... దశాబ్దాల జాప్యం

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు దశాబ్దాలుగా ఉన్న ఒక కల. సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, భద్రాద్రి పవర్ ప్లాంట్, ఐటీసీ, కేటీపీఎస్ వంటి అనేక భారీ సంస్థలు, ఈ జిల్లాకు ఎయిర్‌పోర్ట్ లేకపోవడం పెద్ద లోటు. దశాబ్ద కాలంగా సర్వేలు, హామీలతో కాలం గడుపుతున్నారే తప్ప, నిర్మాణ పనులు మాత్రం ముందుకు సాగడం లేదు.ఎయిర్‌పోర్ట్ ఆవశ్యకత కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు వంటి ప్రాంతాలు భౌగోళికంగా చాలా కీలకమైనవి. ఈ ప్రాంతాలకు రోడ్డు, రైలు మార్గాల ద్వారా ప్రయాణించే సమయం, శ్రమతో కూడుకున్న పని. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటైతే, వ్యాపార కార్యకలాపాలు ఊపందుకుంటాయి. పారిశ్రామికవేత్తలు, అధికారులు సులభంగా రాకపోకలు సాగించవచ్చు. భద్రాచలం రామయ్య ఆలయం సందర్శనకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రాంతంలో వైద్య సేవలు మెరుగుపడతాయి. అత్యవసర పరిస్థితుల్లో రోగులను వేగంగా తరలించేందుకు వీలుంటుంది. సర్వేలకే పరిమితమైన ప్రయత్నాలు గత పదేళ్లుగా కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్‌కు



సంబంధించి పలు సర్వేలు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, కేంద్ర పౌర విమానయాన శాఖ నుంచి సరైన స్పందన లభించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే అధికారులు భూసేకరణకు అనువైన ప్రాంతాలను పరిశీలించారు. కానీ, కేటాయింపు నిధులు, అనుమతులకు సంబంధించిన ప్రక్రియలో జాప్యం.ఈ జాప్యానికి ప్రధాన కారణం స్పష్టంగా తెలియడం లేదు. సాంకేతిక సమస్యలు, నిధుల లభ్యత లేకపోవడం లేదా ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపం తగ్గడానికి కారణాలుగా చెబుతున్నారు. ఏది ఏమైనా, దీని వల్ల స్థానికంగా ప్రజలకు, పారిశ్రామిక రంగానికి తీవ్ర నిరాశ మిగులుతోంది. భవిష్యత్తుపై అలుముకున్న అనిశ్చితి కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్ భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితి. కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోవడం,ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోకపోవడం స్థానికుల్లో ఆందోళన పెంచుతోంది.మరోవైపు, ఈ ప్రాంతంలో ఉన్న భారీ పరిశ్రమలు,పవర్ ప్లాంట్లు తమ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయాలంటే ఎయిర్‌పోర్ట్ తప్పనిసరి.కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ అనేది కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాదు. ఇది ఈ ప్రాంత అభివృద్ధికి ఒక ముందడుగు.మరి ఈ కల ఎప్పుడు నిజమవుతుందో వేచి చూడాలి.ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

# కామ్రేడ్ పైలా చంద్రమ్మ ఐదవ వర్ధంతి సభను విజయవంతం చేయాలి..

- **బొడ్డపాడు అమరులవీరుల స్మారక మందిరం వద్ద కరపత్రాన్ని విడుదల చేశారు .**

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ పైలా చంద్రమ్మ 5వ వర్ధంతి సభనువిజయవంతం చేయాలి.. అలాగే బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనం వద్ద కరపత్రావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాకుళ సాయుధ పోరాట యోధురాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ పైలా చంద్రమ్మ 5వ వర్ధంతి సందర్భంగా కాశీబుగ్గ పీకేఆర్ కళ్యాణ మండపంలో సెప్టెంబరు 25వ తేదీన ఉదయం 10గంటలకు జరగనున్న స్మారక సభను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, సహాయ కార్యదర్శి వంకల మాధవరావు ప్రజలకు పిలుపునిచ్చారు . కామ్రేడ్ పైలా చంద్రమ్మ 2020 సెప్టెంబరు 23న అనారోగ్యంతో కరోనాకు గురై అమరత్వం చెందారని వారు తెలిపారు. బాలల సంఘము నుండి మొదలుకొని ఆరు దశాబ్దాల పైబడిన కాలం విరామం లేకుండా పోరాడిన యోధురాలు చంద్రమ్మని తెలిపారు. 13 సంవత్సరాల జైలు



జీవితాన్ని చంద్రమ్మ అనుభవించారనీ విప్లవమే ఆశగా శ్వాసగా జీవించారని అన్నారు. కామ్రేడ్ చంద్రమ్మ చివరి వరకూ ప్రజల కోసం పని చేశారని తెలిపారు. శ్రీకాకుళంలో ఉద్యమాలు స్తబ్దతకు గురైన తర్వాత పోరాటాలు గోదావరిలోయకి విస్తరించాయనీ దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారత విప్లవోద్యమం కొనసాగుతుందని ప్రకాష్, మాధవ్ వివరించారు. విప్లవోద్యమంలో అమరులైన అమరులను స్మరించుకోవడం అంటే వారి ఆశయ సాధనకు రంకితమవ్వడమేనని అన్నారు. మోదీ హయాంలో లక్షలాది మంది రైతులు అప్పులతో ఆత్మహత్యలను చేసుకుంటున్నారు. కార్మికుల హక్కులను కాల రాస్తున్నారు. ఈ దేశాన్ని ఫాసిస్టు పాలకులు రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారు. హిందూ రాష్ట్రంగా మార్చాలని చూస్తున్నారు. సోమనాథన్ కమిషన్ సిఫారసులను మోడీ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. 130వ రాజ్యాంగ సవరణను తీసుకువచ్చి నేరాస్తులను శిక్షించే చట్టంలాగ పైన కనబడినా దాని అసలు లక్ష్యం రాష్ట్ర హక్కులను కాదని కేంద్రం బలంగా తయారవ్వడానికి రాష్ట్రాల హక్కులను హరించడానికి పూనుకుంటున్నారని విమర్శించారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగుతున్నాయనీ ఈ విధానాలకు వ్యతిరేకంగా చంద్రమ్మ లాంటి అమరుల పోరాట స్ఫూర్తితో ప్రతిఘటనా పోరాటాలు సాగాలన్నారు. అందుకు చంద్రమ్మ స్మారక సభ ఎంతగానో దోహదపడుతుందని, ఈ సభను జయప్రదం చేయవలసిందిగా ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ఏఐకెయంఎస్ జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ, ఐఎఫ్టీయు జిల్లా నాయకులు జుత్తు వీరాస్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మామిడి భీమారావు ,అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారావు , సోమేశ్వర రావు , పలు ప్రజా సంఘాల నాయకులు వంకల పాపయ్య, రాపాక మాధవరావు, బర్ల గోపి, పోతనపల్లి మల్లేశ్వరరావు, జె. అప్పయ్య, గర్తం కామేశ్వరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



**నల్గొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (మన ప్రజావాణి):**తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో



జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ఉండేదనీ, ఆనాటి కేంద్ర హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో విజయవంతమై, అప్పటి నిజాంరాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1948 సెప్టెంబర్ హైదరాబాద్ సంస్థానం..! భారత యూనియన్ లో అంతర్భాగం అని ప్రకటించడం జరిగింది. కావున ఈ రోజును మనం "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" గా జరుపుకుంటున్నాం





అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, యస్బి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఏ.ఓ శ్రీనివాస్ సీఐలు, ఆర్.ఐ లు, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ సమైక్యత వేడుకలు

**నల్గొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (మన ప్రజావాణి):**బుధవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రమావత్ రవీంద్ర కుమార్, శాసనమండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, లతో కలిసి.. జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా.. జాతీయ పతాకావిష్కరణ గావించి ఘనంగా.. సమైక్యతా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... షేక్ బందగి, దొడ్డి కొమరయ్య, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి రావి నారాయణరెడ్డి, లాంటి ఎందరో గొప్ప నాయకుల.. తెలంగాణ సాయిధ పోరాటాల ద్వారా.. మరెందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా... రాచరిక వ్యవస్థనుండి.. ప్రజాస్వామ్యం వైపు నడిపించిన గొప్ప రోజని... వారి స్ఫూర్తితోనే.. తొలిదశ,.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మలిదశ ఉద్యమం.. ఉవ్వెత్తిన ఎగసి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని బుధవారం కాంగ్రెస్ పార్టీ మళ్లీ నియంత పాలనతో ముందుకెళుతుందని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని, బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు



చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, నల్గొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, జె ఎ సి జి వెంకటేశ్వర్లు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాజీ ఆర్.ఓ. మాలే శరణ్య రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున, రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, బక్క పిచ్చయ్య, మైనం శ్రీనివాస్, కాంచనపల్లి రవీందర్రావు, కొండూరి సత్యనారాయణ, కనగల్ సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవ రెడ్డి, మాజీ ఎంపీపీ కరీం పాషా, మాజీ జెడ్పిటిసి తుమ్మల లింగస్వామి, పట్టణ పార్టీ



అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి కనగల్ నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మారగోని గణేష్, రావుల శ్రీనివాసరెడ్డి, జమాల్ ఖాద్రి, దండంపెల్లి సత్తయ్య, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, పల్లె రంజిత్ కుమార్, అశోక్ కందుల లక్ష్మయ్య, బదుపుల శంకర్, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, ఊట్కూరు సందీప్ రెడ్డి, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, గుండెబోయిన జంగయ్య, కోట్ల జయపాల్ రెడ్డి, కన్నెబోయిన నగేష్, తిప్పర్తి మహిళా అధ్యక్షురాలు కొండ్ర స్వరూప, కంచర్ల విజయ రెడ్డి, దొడ్డి రమేష్ కుందూరు ప్రవీణ్ కుమార్ వింజమూరు లక్ష్మణ్ తగుళ్ళ శీను, కొత్తపల్లి పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

# రంగోయి ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమము జరిగింది.

**పలాస,ప్రజావాణి ప్రతినిధి :**పలాస మండలం రంగోయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పక్ష ఉత్సవాల్లో భాగంగా బుధవారము హిందీ దివస్ కార్యక్రమం ఘనముగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పాడ రమేష్ అధ్యక్షత వహించారు. హిందీ భారతదేశ రాజభాసగా ఎంతో గౌరవాన్ని పొందిందని అలాగే మనందరం హిందీ భాష మాట్లాడితే దేశంలో ఎక్కడికైనా వెళ్ళవచ్చని అలాగే భారతదేశంలో ఉన్న రాష్ట్రాలు కలిపే భాష అలాగే ఐక్యం చేస్తే భాషని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయులు బొడ్డు చిన్నారావు మరియు మురళీధరన్ కు ఘనముగా సన్మానించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



# జనరల్ న్యూస్

## గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ సాంబశివరావు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ,.



**మన ప్రజావాణి ప్రతినిధి రామగుండం ఆర్ సి సెప్టెంబర్ 18 :**తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర పండుగ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఏ సాంబశివ రావు తెలంగాణ తల్లి చిత్రపటానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలను సమర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైస్ ప్రిన్సిపల్ ఏ సాంబశివ రావు మాట్లాడుతూ అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి మరియు విద్యార్థులకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1948 వ సంవత్సరంలో సెప్టెంబర్ 17 వ తేదీన హైదరాబాద్ రాష్ట్రం ఆంధ్రరాష్ట్రంలో కలిసి భారతదేశంలో అంతర్భాగం అయిందన్నారు. సుదీర్ఘ కాలం పాటు సాగిన తెలంగాణ ప్రజా ఉద్యమం ఫలితంగా సకల జనులు కలిసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం 2014 వ సంవత్సరం జూన్ 2 వ తేదిన ఆవిర్భవించింది అన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రం ముందడుగులో ఉందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గా ఏర్పడటం వలన కలిగే ప్రయోజనాలు తెలంగాణ ప్రజలందరికీ ప్రజా పాలన ద్వారా సాకారం కావాలని ఆకాక్షించారు. నేటి విద్యార్థులు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని సాధికారత సాధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో శృతి, వైశాలి, రాజాంజలి బృందం తెలంగాణ గీతాలాపన చేసి, జై తెలంగాణ నినాదాలు చేశారు.ప్రజా పాలన దినోత్సవం లో విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టు నుండి సమన్స్ వచ్చినప్పుడు ఎలా స్పందించాలి?



**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి :** క్రిమినల్ కేస్ లో సమన్లు మిస్ అయితే ఏం జరుగుతుంది. కోర్ట్ నుంచి సమన్లు వచ్చినప్పుడు ముద్దాయి 100% తీసుకోవాలి. ఆ సమన్లులో కేస్ వివరాలు, వాయిదా డేట్ ఉంటుంది. ఆ రోజు ముద్దాయి ప్రత్యక్షంగా కానీ, మీ లాయర్ ద్వారా కానీ కోర్ట్ కి అటెండ్ అవ్వాలి. ముద్దాయి హాజరు అవ్వకపోతే కేస్ చిన్నది అయితే ఇంకో వాయిదా ఇస్తారు. అప్పటికి హాజరు కాకపోతే వారెంట్ ఇస్తారు. ఒకవేళ కేస్ పెద్దది అయితే మొదటి సారే వారెంట్ ఇస్తారు. మిత్రులారా చట్టం తెలుసుకోండి - జాగ్రత్త పడండి.న్యాయ సలహాలు, సూచనల కోరకు మమ్మల్ని సంప్రదించగలరు. వివరణ: గోలి సందీప్ కుమార్ అడ్వకేట్ భద్రాద్రి కొత్తగూడెం 9502583750, 9848917167,

## తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన చిలుకూరు మండల బిజెపి నాయకులు



**చిలుకూరు ప్రతినిధి షేక్ మీరా సెప్టెంబర్17(మన ప్రజావాణి ):**భారతీయ జనతా పార్టీ సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా కేంద్ర రాష్ట్ర పార్టీల సూచనల మేరకు చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ అధ్యక్షతన తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను సీనియర్ నాయకులు కోడారు సుదర్శన్, కొండా భూషయ్య, బాలబోయిన వెంకటి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నైజాంకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరులను స్మరించుకోని.కార్యక్రమానికిముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పార్టీ నాయకులు చిలుకూరి శ్రీనివాస్ విశ్వకర్మ జయంతి,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి,ప్రధానమంత్రి జయంతి సందర్భంగా మండల అధ్యక్షులు మహేష్ ప్రధాన కార్యదర్శిలు కొండా శీను,రామినేని నరసింహావర్మ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని శ్రీనివాస్ లతో కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ తిపిరిశెట్టి బసవయ్య, ఉపాధ్యక్షులు వన్నాపురం సతీష్,సీనియర్ నాయకులు కట్టెకోల వెంకన్న,కోడారు రాము,మునుగంటి నాగచారి,సోషల్ మీడియా కన్వీనర్ బుడిగ వీరబాబు,మండల పార్టీనాయకులు బుడిగ సురేష్,ఐదందరబోయిన సైదులు, మేకపోతుల నవీన్,ఆతుకూరి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ది సోమ్ ట్రైబల్ లీడర్షిఫ్ పరిశోధన టీమ్ కు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు..ఏపీ ఆదివాసీ జేఏసీ,భారత్ ఆదివాసీ పార్టీ,ఆదివాసీ సంక్షేమ పరిషత్,ఆదివాసీ నిరుద్యోగుల సంఘం.



**ప్రజావాణి ప్రతినిధి దేవీ పట్నం, సెప్టెంబర్ 17:**ఈ నెల 14 వ,తేదీన,ది సోమ్ ట్రైబల్ లీడర్షిఫ్ జాతీయ పరిశోధన టీమ్ పెద్ద భీం పల్లి 2, మరియు ఆర్అండ్ఆర్ కాలనీ పెద్ద భీం పల్లి 3 కొండ మొదలు కాలనీ సందర్శించించి ప్రజలతో స్వయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకోవాటం జరిగిందని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర ఉప అధ్యక్షులు,ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా మాజీ అధ్యక్షులు,ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు తెల్లం శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండలం ఇందుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద భీం పల్లి 2,మరియు పెద్ద భీం పల్లి 3 ఆర్అండ్ఆర్ కాలనీలో నివాసముంటున్న పోలవరం నిర్వాసితులతో ది సోమ్ ట్రైబల్ లీడర్షిఫ్ జాతీయ పరిశోధన టీమ్ స్వయంగా మాట్లాడి కొత్త విషయాలు తెలుసుకునేందుకు సహకరించిన అధికారులకు ప్రజా ప్రతినిధులకు,పెసా గ్రామ కమిటీ వైస్ చైర్మన్,కార్యదర్శిలకు,వివిధ ఆదివాసీ సంఘాల నాయకులకు,కొండ మొదలు గ్రామ ప్రజలకు,పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు,ప్రజలకు,రాజకీయ పార్టీల నాయకులకు మరియు మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర ఉప అధ్యక్షులు,ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా మాజీ అధ్యక్షులు,ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు తెల్లం శేఖర్ తెలిపారు.

## అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి మంత్రి పొంగులేటి శంకుస్థాపన





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారంతిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలాయపాలెం గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో "స్వస్త్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం తదనంతరం తిరుమలాయపాలెం నుండి ములకలపల్లి బ్రిడ్జి వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి తో పాటు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక



# పలాస లో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ ఉత్సవాలు



**పలాస ప్రజావాణి ప్రతినిధి :** పలాస మున్సిపాలిటీలో విరాట్ విశ్వకర్మ ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. పలాస ఆర్టిసి కాంప్లెక్స్ దరి అప్పయ్య దొర రోడ్డు లో విశ్వకర్మ శిల్పి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూజలను ఏపీ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష కార్యదర్శులు రాయల మల్లేశ్వరరావు, సింహాద్రి ప్రసాదరావు, సంతోష్ కుమార్ మహరాణ సహాయ కార్యదర్శి లక్కోజు తిరుపతిరావు, కోశాధికారి పొట్నూరు సదానంద ఆచారి, గౌరవ అధ్యక్షులు బూరగాపు తులసీదాస్ ఆచారి, ఎల్. రామారావు, కొండపల్లి అర్జున్, కురుమోజు కృష్ణారావు, నరేంద్ర మహరాణ, మనోజ్ మహరాణ, మరియు కార్యవర్గ సభ్యులు, కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. మూడు రోజులు పాటు ఈ ఉత్సవాల జరుగుతాయని శనివారం నాడు అన్న సమారాధన తదుపరి సాయంత్రం నిమజ్జన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పలాస రైల్వే స్టేషన్ మరియు కాశీబుగ్గ చిన్న బ్రాహ్మణ వీధిలో కామాక్షి స్వర్ణ సంక్షేమ సంఘ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కమిటీ హాలు నందు స్వర్ణకారులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వకర్మను తమ ఆదిదేవునిగా కులదైవంగా పేర్కొంటూ వేద మంత్రోచ్చారణల తో యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అత్యంత ఘనంగా అంగ రంగ వైభవంగా పూజలు నిర్వహించడంతో మున్సిపాలిటీలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ స్వామి వారి దర్శనం కోసం భక్తులు భక్తి పారవశ్యంతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శీత్లతండా గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**చిలుకూరు సెప్టెంబర్17(మన ప్రజావాణి):** తెలంగాణ ప్రాంతానికి నిజాం పాలనను నుంచి విముక్తి కలిగిన సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చిలుకూరు మండలం శీత్లా తండ గ్రామ పంచాయతీ అవరణలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత జెండా ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బాణోతు కృష్ణ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,నూనవత్ శరత్, ధీరావత శ్రీనుకుమార్,బాధావత వినోద్ బిక్షపతి,గ్రామపంచాయతి సిబ్బంది దానీయ్య,బాలాజీ,దూప్సింగ్ నాగేశ్వరరావు,ఆశ వర్కర్లు విజయకుమారి, శారద, అంగన్వాడి టీచర్,సుజాత,ప్రమీల ఫీల్డ్ అసిస్టెంట్ తేజవుత్ వాలు గ్రామ నాయకులు, గ్రామపెద్దలు,వివిధ హోదాలో ఉన్న నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన పీఎస్ఆర్ ట్రస్ట్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనలతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి సేవా కార్యక్రమం చేపట్టింది.ఖమ్మం రూరల్ మండల పరిధిలో సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు మరణించిన పలు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు దుఃఖంలో మునిగిన కుటుంబాలను పరామర్శిస్తూ వారికి అండగా నిలిచారు. ఆపద సమయంలో తోడుగా నిలిచిన ఈ సహాయం పట్ల బాధిత కుటుంబాలు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొండాపురం, తల్లంపాడు, ఎం.వి. పాలెం, మంగళగూడెం, కామంచికల్, గోళ్ళపాడు, పల్లెగూడెం తదితర గ్రామాల ప్రజలకు సాయం అందింది.

# మధిర విద్యుత్ శాఖకార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవము



**మధిర మన ప్రజావాణి ప్రతినిధి సెప్టెంబర్ 17.**మధిర సబ్ డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో ఈరోజు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సబ్ డివిజన్ ఏడిఈ అనురాధ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మధిర విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ డి. వినయ్, ఎరుపాలెం సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జి. అనూష మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖండెబాలూర్ లో రైతు వేదిక కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవము



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సెప్టెంబర్ 17:**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని ఖండెబాలుర్ గ్రామంలో గల రైతు వేదిక కార్యాలయంలో ఈరోజు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రైతు వేదిక ఏఈఓ విజయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు . మాజీ సర్పంచ్ భర్త శివరాజ్ దేశాయ్ , ఉపసర్పంచ్ వీరేశం , రాజు, ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామపెద్దలు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్, పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సెప్టెంబర్ 17:**కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ ఆధ్వర్యంలో డోంగ్లి మండలం మొఘ గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మద్నూర్ ఎ ఏం సి వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, ఉప సర్పంచ్ నగేష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగ్రామ్ పటేల్, సుధాకర్ గౌడ్, సాయి పటేల్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమాన్ని కలెక్టర్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించిన మంత్రి







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజాల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమ అమలుకు పైలెట్ మండలంగా తిరుమలాయపాలెం మండలంలో బుధవారం కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ లతో కలిసి తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రి వద్ద ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ రెండు రంగాలకు పుష్కలంగా నిధులు వెచ్చించి, పేదవారిప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని విధాలుగా అండదండలు అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఆడబిడ్డలకు ఎటువంటి ఇబ్బంది, బాధలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.వైద్యాధికారులు, సిబ్బంది దేవుళ్ళతో సమానమని, భగవంతుని రూపమని, రోగులకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందించాలన్నారు. పేదవారికి,ధనికులతోపాటు మెరుగైన వైద్య సేవలు అందాలన్నారు. తిరుమలాయపాలెం ఏరియా ఆసుఅత్రి 30 పడకల నుండి 50 పడకల కు అప్ గ్రేడ్ అయిందన్నారు. ఆసుపత్రిలో క్రొత్త స్కానింగ్, ఎక్స్-రే మిషన్లు, డెంటల్ చెయిర్ నెలాఖరుకు ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి తెలిపారు.మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపట్టిన ఈ కార్యక్రమం 15 రోజుల కార్యక్రమంలా కాకుండా చిత్తశుద్ధి తో చేపట్టాలని మంత్రి అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఇట్టి కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపడతారని అన్నారు. ఆశాలకి లక్ష్యాలను ఇచ్చి, ప్రతి ఒక్క మహిళ, పిల్లలు పరీక్షలు చేయించుకొనేలా చైతన్యం తేవాలన్నారు. వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జీవనశైలి వ్యాధులు పూర్తిగా ముదిరేదాక తెలియదని, సమస్యలు ఉన్నా లేకున్నా పరీక్షల ద్వారా తెలుస్తుందని అన్నారు. స్పెషలిస్ట్ డాక్టర్లతో క్యాంపులు నిర్వహిస్తారని, ఉచిత పరీక్షలు, చికిత్స తో పాటు ఫాలో అప్ చేస్తారని,ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడు తూ, బుధవారం నుండి ప్రారంభం అయ్యే స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.
ఈ సందర్భంగా మంత్రి పోషణమాసం 2025 కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. మంత్రి, మండలానికి చెందిన 21 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.అంతకుముందు మంత్రి, ఏరియా ఆసుపత్రి తనిఖీ చేశారు. ఫార్మసీ, ఏఎన్సి ఓపి, మెడికల్ ఓపి, క్యాజువాలిటి విభాగాలను సందర్శించి, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మంత్రి ఆసుపత్రి లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనంలో లీకేజుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో కావాల్సిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని సదుపాయాల కల్పన చేయనున్నట్లు, మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కల్గించాలన్నారు.మంత్రి పర్యటన లో 1 కోటి 50 లక్షలతో చేపట్టనున్న తిరుమలాయపాలెం- ముల్కలపల్లి హై లెవల్ బ్రిడ్జి అప్రోచ్ మరమ్మత్తు పనులకు శంఖుస్థాపన చేశారు.ఏ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం%ద%హెచ్ఓ డా. చందు నాయక్, వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాసరావు, డా. వైదేహి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయ పాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలి
- అర్హులందరికీ అభయహస్తం గ్యారెంటీ పథకాలు అమలు
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాల నిర్మాణం
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో బుధవారం ఉదయం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలను ఉద్దేశించి తన సందేశాన్ని తెలియజేసారు.రైతాంగం, కూలీలు భూమి కొరకు, భుక్తి కొరకు భూ పోరాటాలు చేసి, నిజాంప్రభుత్వ సాయుధ రజాకార్లను ఎదురించారని, నిజాం సంస్థానాన్ని సమాఖ్య భారతదేశం ప్రజా పాలనలో భాగంగా చేయుటకు ఎన్నో పోరాటాలు జరిగాయనీ, ఖమ్మం జిల్లాకు కూడా ఇట్టి పోరాటాలలో ప్రముఖమైన పాత్ర ఉందని తెలిపారు. ఆనాడు స్వామి రామానంద తీర్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సర్దార్ జమలాపురం కేశవ రావు మహనీయులు, కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ లాంటి అనేక మంది పోరాటంలో భాగస్వామ్యం అయ్యారని, రజాకార్లకు వ్యతిరేకంగా వీరొచితంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ఈ ప్రాంతాన్ని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వామ్యం చేశారని, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.మాహాకవి దాశరథి ఖమ్మం జిల్లా నుంచి ప్రయాణం సాగించారని, ఆనాడు సంఘాల ఏర్పాటులో, గ్రంథాలయ ఉద్యమాలలో, రజాకార్లకు వ్యతిరేకంగా, వీరొచితంగా జరిగిన పోరాటంలో ఖమ్మంకు ప్రముఖ పాత్ర ఉందని, బొమ్మ కంటి సత్యనారాయణ రావు, రామ్ చందర్ రావు, శీలం సిద్ధారెడ్డి, నల్లమల్ల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్ అలీ, వెంగళరావు లాంటి అనేక ప్రముఖులు మన జిల్లా నుంచి ప్రముఖ పాత్ర పోషించారని, ఖమ్మం ప్రాంతం నుండి ఇమ్రోజ్ ఉర్దూ పత్రికా ఎడిటర్ అయిన షోయబ్ ఉల్లా ఖాన్ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా కలమెత్తి రజాకార్ల చేతిలో మరణించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించడం జరిగిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయి నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకె గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. 2030 నాటికి లక్షా 98 వేల కోట్ల పెట్టుబడి తో 20 వేల మెగా వాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసి లక్షా 14 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించా లని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇందిరా మహిళ శక్తి పథకం క్రింద మహిళా సంఘాల ద్వారా రెండు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద మన జిల్లాలో మొదటి విడత క్రింద 550 లబ్ధిదారులను ఎంపిక చేసి సోలార్ పంపు సెట్ల ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టి, బీసి, మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 128 రెసిడెన్షియల్ పాఠశాలలో 20 వేల 502 మంది విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం వసతి కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో, ఇంగ్లీష్ మీడియం బోధనతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు.రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లను జారీ చేశామని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, మధిర, సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ చేపట్టిన నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ చేపట్టిన 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు,130 కోట్లతో వైద్యకళాశాల భవన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయనీ, 139 కోట్లతో 10 రెండు వరుసల రహదారిని 4 వరుసల రహదారులుగా విస్తరించడం జరిగిందనీ, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో లక్షా 38 వేల 790 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పన చేస్తున్నామని, దీని ద్వారా నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా, లంక సాగర్ ప్రాజెక్టులు, చిన్న నీటి వనరుల సాగునీటి సప్లిమెంట్ చేసేందుకు పాలేరు లింక్ కాలువ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.పర్యావరణ సమతుల్యత పాటించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి 2025-26 సంవత్సరంలో జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద 35 లక్షల 32 వేల మొక్కలు నాటడం లక్ష్యంగా చర్యలు చేపట్టి, ఇప్పటి వరకు 29 లక్షల 68 వేల ఒక వంద మొక్కలు నాటడం జరిగిందనీ తెలిపారు.అంతకుముందు దేశ భక్తి గేయాలపై న్యూ విజన్ కాన్సెప్ట్ స్కూల్, టేకులపల్లికి చెందిన టీజిఎస్.డబ్ల్యూఆర్ ఎస్ గురుకుల బాలికల విద్యార్థినిలు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం గిరిజన సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం, గురుకుల శాఖలు, మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, చేనేత జౌళి శాఖ,తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య, వ్యవసాయ, విద్యుత్, తదితర శాఖలు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్ లను డిప్యూటీ సి.ఎం. సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రసాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకం జుక్కల్ ఎమ్మెల్యే తోట.

**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సెప్టెంబర్ 17:**కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గ సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమాజానికి అవసరమైన సమాచారాన్ని ప్రజలకు అందించడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, అలాగే అభివృద్ధి, సామాజిక సంక్షేమ పథకాలకు కాపలాదారులుగా నిలవడంలో జర్నలిస్టుల పాత్ర చాలా ముఖ్యమైనదని ఎమ్మెల్యే పేర్కొన్నారు..అనంతరం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు సందూర్ వార్ హన్మండ్లు, ఉపాధ్యక్షులు శివాజీ అప్పా,ప్రధాన కార్యదర్శి కర్రెవార్ బాలాజీ, కార్యదర్శి ఆకుల పాండు, కోశాధికారి నగేష్ పాలేకర్ లను శాలువాతో సన్మానించారు..



# వేములవాడలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

- బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు
- మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొన్న యువకులు
- రక్తదాతలకు సర్టిఫికెట్లు అందించిన నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు
- హాజరైన జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి





**మన ప్రజావాణి//వేములవాడ, సెప్టెంబర్ - 17-:**వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోది 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పట్టణ బీజేపి ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ఇష్టమైన కోడెమొక్కు ను చెల్లించారు. నరేంద్ర మోడీపై శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ కార్యక్రమం జరుపుకున్న అనంతరం రక్తదాన శిబిరంలో వేములవాడ పట్టణం నుండి 25 మందికి పైగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి పాల్గొని యువకులు స్వచ్ఛందంగా ప్రధాని మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడం హర్షినియమన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు పాల్గొని రక్తదాతలకు సర్టిఫికెట్లు అందించారు, ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ మోడీ పుట్టినరోజును కన్నుల పండుగగా జరుపుకునేందుకు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. తదుపరి యాచకులకు అన్నదాన కార్యక్రమం పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు, పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ కలియుగ శివాజీ హిందూ బాంధవుడు ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలియజేశారు. రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని భారతదేశానికి తమ అమూల్యమైన సేవలందించాలని రాజన్నను వేడుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధ్యత కుటుంబాలకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ





**నసురుల్లాబాద్ సెప్టెంబర్ 17 (మన ప్రజావాణి)** నసురుల్లాబాద్ మండల పరిధిలో కంసెట్పల్లి, నాచుపల్లి, బుధవారం మాజీ శాసనసభ్యులు ఎండల లక్ష్మీనారాయణ నాచుపల్లి గ్రామానికి బిజెపి పార్టీ కార్యకర్తల తండ్రి బండపల్లి రాములు ఇటీవల మరణించడంతో ఫోటోకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం కంసేట్ పల్లి గ్రామానికి చెందిన మంగలి రఘు నాలుగు రోజుల కిందట మరణించడంతో ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కుటుంబాలకు మనోధైరం . మీకు ఎల్లప్పుడు అండగా ఉంటామని చెప్పారు బిజెపి కార్యకర్తలకు మనోధైరాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చందూరి హనుమన్లు, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీ నారాయణ, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు, బాధిత కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం









**కోరుట్ల,సెప్టెంబర్ 17(ప్రజా వాణి)** భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణవిమోచనదినోత్సవం.ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ జాతీయ పతాకావిష్కరణ చేసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలేటి నరేందర్ రెడ్డి జిల్లా నాయకులు సుధవేణి మహేష్ మాట్లాడుతూ ఆగస్టు 15 1947 లో స్వతంత్రం వచ్చిన మన తెలంగాణ నిజాం నిరంకుశ పాలనలో ఉన్నము. అప్పటి రాష్ట్రపతి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో ఆపరేషన్ పోలో ద్వారా సెప్టెంబర్ 17న భారత దేశంలో నిజాం మెడలు వంచి విలీనం చేస్తారు అని,వల్లభాయ్ పటేల్ ని తలుచుకుంటూ వారికి ధన్యవధలు తెలిపారు. అలాగే నిరంకుశ నిజాం పీడ విరుగుడైన రోజు,రాక్షస రజాకర్ల పైశాచిక కృత్యాలకు చరమ గీతం పాడిన రోజు అని,రాక్షసుల పాలన నుండి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందిన రోజు అని సర్దార్ పటేల్ దృఢ సంకల్పంతో నేతృత్వంలో,భారత మిలటరీ ధైర్య సాహసాలతో ఎందరో తెలంగాణ ప్రజల పోరాటాల ఫలంగా,మరెందరో తెలంగాణ వీరుల బలిదానాల ఫలితంగా, నిజాం నిరంకుశ కబంధహస్తాల నుండి తెలంగాణ విమోచన పొంది స్వేచ్ఛా వాయువులు పీల్చిన రోజు 'సెప్టెంబర్ 17' ఈ సందర్భంగా స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జాతీయ పథకం ఎగురవేసి తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా స్థానిక కోరుట్ల పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో,హనుమాన్ గుట్ట అభయాంజనేయ స్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో భాగంగా మోదీ నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని వారి పేరు పైన అర్చన చేసి, ప్రత్యేక పూజలు చేయడం జరగింది. అలాగే సేవా పక్వడ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకొని కోరుట్ల పట్టణ పురపాలక సంఘం కార్మికుల కోసం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించరు ఇట్టి అన్నప్రసాద కార్యక్రమం కోసం సహకారం అందించిన అల్లాడి దినేష్ నీ బిజెపి కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో అభినందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఎర్ర రాజేందర్,ఇట్యాల నవీన్ కుమార్,చెట్లపెల్లి సాగర్, మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్, జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీ నారాయణ,సీనియర్ నాయకులు ఇందురి సత్యం, జక్కుల జగదీశ్వర్,రావు, మాసం ప్రసాద్,చిరుమల్ల ధనుంజయ్, పోతుగంటి శ్రీనివాస్,గిన్నెల శ్రీకాంత్, పట్టణ శాఖ ఉపాధ్యక్షులు కంఠం ఉదయ్,అక్కెనపెల్లి వెంకట రమణ,ఉప్పులూటి రాఘవులు, మైదం సత్యనారాయణ,కోశాధికారి నెమురి విజయ్,కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి,మహిళా మోర్చా నాయకురాలు చెట్టిపెల్లి మమత, ప్రకాష్ రాధారపు సత్యనారాయణ గుద్దేటి రాజేందర్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు సడిగే మహేష్ కలాల సాయిచందు, ఉరుమడ్ల చరణ్ దామా శ్రావణ్ గంద్ర వెంకటేష్, దమ్మ సంతోష్,మ్యకల గణేష్, రాగం శెట్టి సాయి మామిడి మల్లేశం చిట్యాల రాజేంద్ర కుమార్,అల్లే నర్సయ్య, ఆకుల ఆనంద్,మైనారిటీ మోర్చ అధ్యక్షులు ఎండీ అమ్ము మాస్ ఎం ఎస్ అక్మల్, బీజేపీ,బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సెప్టెంబర్ 17:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జుక్కల్ మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజున జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జాతీయ జెండా ఆవిష్కరించారు.. ఆయన మాట్లాడూతూ... ఎందరో మహ నీయుల త్యాగఫలం వల్ల రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో తెలంగాణ విలీన మైన శుభదినం రోజున జరుపు కుంటున్న "ప్రజా పాలన దినోత్సవం" సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శుభాకాంక్షలు తెలియజేశారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందనిప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష, వారి ఆలోచన.. ఇది నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి అని పేర్కొన్నారు..తెలంగాణ అంటే త్యాగం.. ఆనాటి సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్నూర్ సహకార సంఘంలో ప్రజాపాలన దినోత్సవం




**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సెప్టెంబర్ 17:**కామారెడ్డి జిల్లా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మద్నూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవరణలో బుధవారం సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఆయన మాట్లాడుతూ...ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేస్తూ,తెలంగాణ బాణిస సంకెళ్ళు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న ఆవిష్కృతమైంది.రాచరిక పాలన అంతమై ప్రజాస్వామ్య వ్యవస్థానం ప్రారంభమైంది. తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా ప్రజా పాలనలో జీవించే హక్కును సాధించుకున్న చారిత్రాత్మక ఘట్టాన్ని ఈ దినోత్సవం అందరికీ గుర్తు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మద్నూర్ మార్కెట్ చైర్మన్ సౌజన్య రమేష్ వైస్ చైర్మన్ పరమేశ్ పటేల్ హనుమాన్లు స్వామి కార్యదర్శి జోలిగే వార్ బాబు పటేల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ..

- ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యం..
- రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్‌గా నిలుస్తోంది..
- అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే కుల గణన..
- తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.













**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి:** తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన మంత్రికి ఇల్లందు క్రాస్ రోడ్ లో గల సింగరేణి గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణలో కార్యక్రమానికి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆది నారాయణ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు తన సందేశాన్ని అందించారు. ప్రజా పాలన దినోత్సవం తెలంగాణ చరిత్రలో గర్వకారణమైన రోజు అని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాదు సంస్థానం భారతదేశంలో కలిసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేస్తుందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు, ప్రజా పోరాట యోధుల త్యాగం వల్లే నేడు ప్రజాస్వామ్య విలువలు స్థిరపడ్డాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజలే పాలకులు, ప్రజలే అధిపతులు అనే స్ఫూర్తిని బుధవారంరోజు అందరికీ గుర్తు చేస్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఐటీ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో ప్రజల హక్కులు కాపాడబడుతున్నాయని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాల ద్వారా రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్‌గా నిలిచిందని పేర్కొన్నారు.జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సీతారామ ప్రాజెక్ట్‌తో నీటి కల నెరవేరిందని, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్థాపనతో జిల్లాకు ఖ్యాతి తెచ్చిందని, భద్రాచలానికి రాకపోకల సౌకర్యం కల్పించేలా రైల్వే లైన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, రింగ్ రోడ్, బైపాస్ రోడ్, నేషనల్ హైవే పనులు కూడా ప్రగతిలో ఉన్నాయని వివరించారు. సింగరేణి సంస్థను బలోపేతం చేయడం, భవిష్యత్‌లో థర్మల్ సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. తరువాత ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి, విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ విరాట్ విశ్వకర్మ విశ్వశిల్పి, దేవశిల్పి, ఆకాశానికి, భూమికి, దేవాలయాలకు, రథాలకు, ఆయుధాలకు రూపకర్తగా నిలిచారని వివరించారు. దేవతలకు కావలసిన నిర్మాణాలు, నగరాలు, ఆభరణాలు, శిల్పకళా నిర్మాణాలు అన్నీ విశ్వకర్మ సృష్టి ఫలితమని ఆయన అన్నారు. విశ్వకర్మ ఆవిష్కరణలు, శిల్పకళ, శ్రమ విలువను గుర్తిస్తూ ఆయనను అద్యబ్రహ్మగా పూజిస్తున్నామని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు, కూలీలు, శ్రమజీవులు, చేతివృత్తిదారుల ప్రతిభ, కృషి వల్లే సమాజం ముందుకు సాగుతుందని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. బీసీల కులగణన కూడా ఈ వర్గాలకు గౌరవప్రదమైన స్థానం కల్పించడానికి చేపట్టిన ఒక చారిత్రక అడుగు అని తెలిపారు. ఈ కుల గణనను అందరూ సమర్పించి అక్కడకు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు, కేంద్ర ప్రభుత్వం దీనికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సంక్షేమ పథకాలు ప్రతి వర్గానికి చేరేలా చూడటం మనందరి బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, బీసీ సంఘం నాయకులు వెంకటాచారి , వారాధి సత్యనారాయణ , బసవపాత్రుని తిరుపతి, వారాధి రామాచారి, బి. సాంబయ్య, ఎస్. కృష్ణమాచారి, కూరపాటి లింగాచారి, పొడిచేటి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ గ్రామపంచాయతీలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం.



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సెప్టెంబర్ 17:**కామారెడ్డి జిల్లా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జుక్కల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవరణలో బుధవారం ఎంపీడీవో శ్రీనివాస్ జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఆయన మాట్లాడుతూ.. .ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేస్తూ,తెలంగాణ బాణిస సంకెళ్ళు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న ఆవిష్కృతమైంది.రాచరిక పాలన అంతమై ప్రజాస్వామ్య వ్యవస్థానం ప్రారంభమైంది. తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా ప్రజా పాలనలో జీవించే హక్కును సాధించుకున్న చారిత్రాత్మక ఘట్టాన్ని ఈ దినోత్సవం అందరికీ గుర్తు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపిఓ రాము , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ రాజు, బిల్ కలెక్టర్ మనోజ్, గ్రామ మాజీ సర్పంచ్ రాములు సెట్, సొసైటీ చైర్మన్ శివానంద్, మాజీ ఎంపీపీ భర్త నీళ్లు పటేల్, సాయ గౌడ్ ,మాజీ ఎంపిటిసి ఇమ్రాన్ ఖాన్, రాజు సెట్ ,వార్డ్ నెంబర్ రాము, రామ్ గొండ, విజయ్ కుమార్ సెట్ , సాయినాథ్ , ఆశు ఖాన్, మారుతి, హనుమాన్లు, తదితరులు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కోరుట్ల పురపాలక సంఘంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



**కోరుట్ల,సెప్టెంబర్ 17(ప్రజా వాణి)** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కోరుట్ల పురపాలక సంఘంలో జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేసిన మున్సిపల్ కమిషనర్ రవీందర్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్,టీపీస్ రమ్య ఏ ఈ లక్ష్మీ జయ జె ఏ ఓ శివకుమార్,ఇంచార్జ్ రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, అశోక్, వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్నవ పుట్ట మధు

- దమ్ముంటే శ్రీపాద రావు విగ్రహాన్ని ముట్టుకొని చూడు
- నీ రౌడీయిజం గుండాయిజం ఇక సాగనివ్వ మంటున్న
- రామగిరి మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్



మంథని మన ప్రజావాణి సెప్టెంబర్ 17:మాజీ స్పీకర్ శ్రీపాదరావు పై పుట్టమధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ అన్నం పెట్టినోళ్లకే సున్నం పెట్టిన విధంగా పుట్టమధు వ్యవహార శైలి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్పీకర్ గా పనిచేసి ఆ పదవికే వన్నె తెచ్చిన వ్యక్తి స్వర్గీయ శ్రీపాదరావు ని అన్నారు.ఆయన పెట్టిన రాజకీయ భిక్ష వల్లే ఎంపీపీగా,జడ్పీటీసీగా, ఎమ్మెల్యేగా, జడ్పి ఛైర్మన్ గా ఎదిగిన పుట్టమధుకు అహంకారం నెత్తికెక్కి శ్రీపాదరావు విగ్రహాలు తీసేస్తామని అంటున్నారని అన్నారు మంథని నియోజకవర్గాన్ని అన్ని రకాలు అభివృద్ధి చేసేందుకు అనునిత్యం పనిచేస్తున్న శ్రీధర్ బాబు ని చూసి ఓర్వలేకనే బడుగు బలహీన వర్గాల ప్రజల్లో చిచ్చుపెట్టేందుకు పుట్టమధు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని మంథని ప్రజల ప్రతీ కష్టసుఖాల్లో భాగమవుతున్న శ్రీనుబాబు పై సైతం పదేపదే తన అక్కసును వెళ్లగక్కుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసినా, అణగారిన వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నించిన మంథని ప్రజల నుంచి తిరుగుబాటు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని శ్రీ రామాలయ దేవాలయంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన బుధవారము బిజెపి జిల్లా కౌన్సిలర్ నెంబర్ సున్నం సాయిలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు, అనంతరం ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిలర్ నెంబర్ సాయిలు మాట్లాడుతూ భారతప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రపంచంలో గొప్ప నాయకుడుగా ఎదగాలని ఆయన నిండు నూరేళు అయురారాగాలతో జీవించాలని కోదండ రాముని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిలర్ సున్నం సాయిలు, బిజెపిమండల సీనియర్ నాయకులు, అనుసూరి శ్రీనివాస్, అరిగే నారాయణ, జి యాదగిరి గౌడ్, అనిల్ గుప్తా, దుర్గం సంజీవులు, కంది పెద్ద సాయిలు, ఉలింగ గోపి, సీనియర్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం

- వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్




మన ప్రజావాణి//వేములవాడ, సెప్టెంబర్ 17:వేములవాడ రూరల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినాన్ని పార్టీ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకం ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని కోరుట్ల బస్టాండ్ లో ఘనంగా నిర్వహించారు. అలాగే వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చేన్నమనేని వికాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో వేములవాడ రూరల్ నుండి సుమారు 30 మంది కార్యకర్తలు రక్తదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరమేశ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలం ఈ తెలంగాణ భూమికోసం భుక్తి కోసం సాగించిన పోరాటంలో అనేక మంది అసువులు బాసారని మలిదశ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసుకున్న ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారునికి నివాళి అర్పించారు.అదేవిధంగా ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతగా నిలిచే అరుదైన అవకాశం రక్తదానం నేటి యువత రక్తదానం చేయడంలో ముందుంటున్నారని తెలిపారు. ప్రధానీ మోడీ జన్మదిన సందర్భంగా ఇలాంటి అద్భుత అవకాశాన్ని కల్పించిన చేన్నమనేని వికాస్ రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన రూరల్ కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



నసురుల్లాబాద్ సెప్టెంబర్ 17 (మన ప్రజావాణి) నస్రుల్లాబాద్ మండల పరిధిలో. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పాలన వివరిస్తూ ప్రజాపాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి సీట్లు పంపిణీ చేశారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో, ఎంపీడీవో రవి ఈశ్వర్ గౌడ్, తాసిల్దార్ కార్యాలయంలో, సువర్ణ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన తాసిల్దార్ సువర్ణ మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15 నా స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సమస్తనం మాత్రం మరో 13 నెలలు పాటు నిజాం నిరంకుశత్వ పాలనలో మగ్గింది చివరికి 1948 సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వం ఆపరేషన్ ఫోలో సైనిక చర్య ద్వారా హైదరాబాద్ స%శీ%స్థానం భారతదేశంలోని విలీనమైనది దీంతో సెప్టెంబర్ 17న వియోచన దినంగా పేర్కొన్నారు అయితే ప్రభుత్వం దేనిని విలీన దినోత్సవం గా, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా పేర్కొన్నాయి. . ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ సువర్ణ, ఎంపీడీవో రవి ఈశ్వర్ గౌడ్, ఆర్ ఐ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు,

## జగిత్యాల జిల్లా లారీ ఓనర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక





కోరుట్ల,సెప్టెంబర్ 17 (ప్రజా వాణి) జగిత్యాల జిల్లా నూతన లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి ఏనుగంటి సామ్రాట్ జగిత్యాల జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు మొహమ్మద్ అన్వర్ ప్రధాన కార్యదర్శి బొమ్మల శంకర్ సహాయ ప్రధాన కార్యదర్శి అంజాద్ ఖాన్ కోశధికారి రాచకొండ శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు ఫరూక్,షైక్ వాజీద్ కోండ శ్రీనివాస్ మొహమ్మద్ ఫర్దోస్ మొహమ్మద్ రఫీక్ మొహాన్ ఈ కార్యక్రమంలో జగిత్యాల్ కోరుట్ల మెట్పల్లి లారీ ఓనర్స్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ, మోదీజీ పుట్టినరోజు వేడుకలు

నల్గొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (మన ప్రజావాణి):సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ కేంద్రంలో మండల, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ ఇంచార్జ్ జిల్లా నాయకులు బొడిగ అశోక్ గౌడ్ మాట్లాడుతూ 1947లో బ్రిటిష్ పాలకుల కబంధహస్తాల నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, తెలంగాణ రాష్ట్రానికి మాత్రం ఎందరో తెలంగాణ అమరవీరుల ప్రాణ త్యాగాలతో, సర్దార్ వల్లభభాయ్ పటేల్ సైనిక చర్యతో నిజాం నవాబ్ కబంధ హస్తాల నుండి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విమోచనం వచ్చింది. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గతంలో బి ఆర్ యస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. రానున్నది బిజెపి ప్రభుత్వమేనని అప్పుడు అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా మనదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ 76వ పుట్టినరోజు సందర్భంగా



స్థానిక బస్టాండ్ సమీపంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రధానిగా కీర్తి ప్రతిష్టలు పొందిన యుగపురుషుడు మోదీకి అని, ఆయన కృషి వల్ల నిస్వార్థ పాలన వల్ల దేశం అవినీతిరహిత, ఉగ్రవాద రహిత సుసంపన్న దేశంగా కీర్తించబడుతుందని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ఇత్తడి కళాకారులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, సీనియర్ నాయకులు మేకల సుదర్శన్ రెడ్డి, చిలుకూరి అశోక్, జిల్లా పార్టీ కోశాధికారి కాసాల జనార్ధన్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, బోడ ఆంజనేయులు, మాదగోని నాగార్జున, కళ్ళెం సురేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, ఆవుల అశోక్ యాదవ్, నాయకులు తడకమళ్ళ శ్రీధర్, గురజాల కృష్ణ, నలపరాజు యాదగిరి, దోటి శివ, సామ వెంకట్ రెడ్డి, కోమటి ఓంకారం, కర్నాటి శ్రీను, ఇరిగి శివ, చిట్టిప్రోలు వెంకటేశం, తోకల రవీందర్, చెనగాని శేఖర్, దోటి కిరణ్, గండు శ్రీకాంత్, మంచుకొండ సాగర్, తడకమళ్ళ అశ్విని, గురజాల అలివేలు, గండు లక్ష్మి, పున్న నరసింహ, ఆవుల వెంకన్న, రామలింగం, సైదులు తరి సురేష్, బూత్ అధ్యక్షులు గన్నవరం నాగరాజు, బోయపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ' మెగా వైద్య శిబిరం ప్రారంభం..

- మూకమామిడి ఏకలవ్య పాఠశాల దేశంలో ఆదర్శ పాఠశాలగా నిలవాలి
- " విద్య, సౌకర్యాల సమగ్రతతో మూకమామిడి ఏకలవ్య పాఠశాల దేశానికి మోడల్ పాఠశాలగా"
- గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో 8 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన.
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..













భద్రాద్రి జిల్లా బ్యూరో/ములకలపల్లి (మన ప్రజావాణి) : ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్" లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆరోగ్య కేంద్రంలోని రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన మహిళలతో కోయ భాషలో మాట్లాడుతూ ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకొని మహిళలు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు విద్య అత్యంత ముఖ్యమని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని వాటిని వినియోగించుకొని అభివృద్ధి సాధించాలన్నారు. మంత్రి ములకలపల్లి మండలం మోకమామిడి ఏకలవ్య పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఘన స్వాగతం పలికిన ఈ సందర్భంగా మంత్రి తరగతి గదులు, సంగీత గది పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. రాష్ట్రవ్యాప్తంగా 23 ఏకలవ్య పాఠశాలలు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన విద్యాభివృద్ధి కోసం 8 పాఠశాలలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేసి ఆరోగ్య వివరాలు నమోదు చేసే విధానాన్ని అమలు చేయడం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగమని పేర్కొన్నారు. విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి రహదారులు కీలకమని, జిల్లాలో రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మూకమామిడి ప్రాజెక్టు సమయంలో పది ఎకరాలు కేటాయించడం ద్వారా ఈ పాఠశాల ఏర్పాటు సాధ్యమైందని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రీడా సామాగ్రి అందించి వారిని అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.జిల్లా ఖ్యాతి పెంచే విధంగా దేశంలోనే మొట్టమొదటి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపించామని, దీని ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఏకలవ్యుడి ఏకాగ్రత, పట్టుదలను ఆదర్శంగా తీసుకుని ఈ పాఠశాల దేశానికి మోడల్‌గా నిలవాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ "నేను సైతం చేయుట" కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు రూ.1.75 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, వాటిలో పాఠశాల భవనాలు, వసతి గృహాలు, ఆవరణ గోడలు, తాగునీటి సదుపాయాలు, రహదారుల మెరుగుదల వంటి పనులు ఉన్నాయని వివరించారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకోసం తరగతి గదులు, లైబ్రరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా సామాగ్రి వంటి సౌకర్యాలను విస్తృతంగా కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో మాత్రమే కాకుండా క్రీడలు, సాంకేతిక రంగాల్లోనూ రాణించాలని సూచించారు. గిరిజన విద్యార్థుల అభివృద్ధి, సాధికారత ద్వారా గ్రామాలు, జిల్లా, రాష్ట్రం మొత్తానికి మేలుకలుగుతుందని, ఆ దిశగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కలిసి ప్రతి చర్యను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, పూర్వంలో విద్యార్థులకు సదుపాయాలు లేకపోయినా ఇప్పుడు ప్రభుత్వం విద్య ప్రమాణాలను పెంచే విధంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల త్యాగాలను దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలను సాధించాలని సూచించారు. మన జిల్లా భూగర్భ సంపదల కోసం ప్రసిద్ధి చెందిందని, జియోలాజికల్ మ్యూజియం ద్వారా భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగి జిల్లా ఖ్యాతి పెంచాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని, క్రీడలు, సాంకేతిక రంగాల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. పాఠశాలలు కేవలం చదువుకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యార్థులు పట్టుదలతో ముందుకు వస్తే రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని కలెక్టర్ గారు అభిప్రాయ పడ్డారు.అనంతరం మంత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తదుపరి దమ్మపేట మండలం గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో రూ.8.60 కోట్ల వ్యయంతో వసతి గృహాలు, తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణాలకు శంకుస్థాపన చేసి, కొత్తగా నిర్మించిన బాలుర వసతి గృహాన్ని ప్రారంభించారు. అద్వంత ఎంటర్‌ప్రైజెస్ సహకారంతో రూ.46 లక్షలతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు ఆట మైదానం, క్రీడా సామాగ్రి త్వరగా అందించాలని, నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యం పట్ల ఆసుపత్రులు అంకితభావంతో పని చేయాలి

- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆదేశాలు
- ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమ నిబంధనలు పాటించాలి
- ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్య సేవలు పట్ల సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం.



ఖమ్మం బ్యూరో ప్రతినిధి, మన ప్రజావాణి :ప్రజారోగ్యం పట్ల ఆసుపత్రులు అంకిత భావంతో పని చేయాలని డిప్యూటీ సిఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రిభట్టి విక్రమార్కమల్లు బుధవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, వైద్య అధికారులతో కలిసి వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ, 627 ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలకు అంకితభావంతో మంచి సేవలు అందించాలని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఎన్ని అవాంతరాలొచ్చినా ప్రజలకు ఇబ్బంది కావొద్దన్న ఆశయంతో చాలా ఆసుపత్రు లను ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ పరిధిలో చేర్చుకొని జిల్లా స్థాయిలో కో-ఆర్డినేటర్ ల ద్వారా మానిటరింగ్ చేస్తూ కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించిందని అన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఇన్స్టిట్యూట్లు, ఆసుపత్రులు ఆధునిక సౌకర్యాలతో పాటు క్లినికల్ ఎస్టాబ్లీష్మెంట్ చట్టం ప్రకారం నియమ నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి పోల్యూషన్ బోర్డ్ సర్టిఫికెట్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ లో నాణ్యతలు పాటించాలని, పేషంట్ కు, పేషంట్ తో పాటు వచ్చేవారికి ఆసుపత్రు లలో కనీస సౌకర్యాలు తప్పక కల్పించాలని, వైద్య సేవలకు, సర్జరీలకు తీసుకునే చార్జెస్ ను రాక్ రేట్స్ చార్ట్ ప్రజలకు కనపడే విధంగా అందుబాటులో ఉంచాలని అన్నారు.వైద్యశాఖ అధికారులు మరో వారం రోజుల పాటు కనీస అవసరాలు, ట్రీట్మెంట్ ప్రోటోకాల్ పద్ధతి, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమ, నిబంధనలు ప్రైవేట్ ఆసుపత్రులు పాటిస్తున్నారా లేదా అని తనిఖీలు చేయాలని, ప్రజలకు సరైన వైద్యం అందించని, కనీస వసతులు లేని ఆసుపత్రులను, ప్రజల నుండి ఆరోపణలు వచ్చిన ఆసుపత్రులను గుర్తించి రూల్స్ కు విరుద్ధంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలని, వైద్య అధికారులు అప్రమత్తంగా వుండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి.కళావతి బాయి, గవర్నమెంట్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.నరేందర్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.చందు నాయక్, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ శ్రీనివాస్ , సంబంధిత అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# సుదీర్ఘ పోరాటాల నేల తెలంగాణ

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- కలెక్టరేట్ లో జాతీయ పతాకావిష్కరణ చేసిన అదనపు కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి, మన ప్రజావాణి :**సుదీర్ఘ పోరాటాల నేల తెలంగాణ అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం తన అస్తిత్వం, గుర్తింపు కోసం సుదీర్ఘంగా పోరాటం చేసిందని, ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, దశాబ్దాల పాటు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి సాధించుకున్నామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత మన బతుకమ్మ, బోనాలు, సంస్కృతికి , మన కళలకు, సంప్రదాయాలకు మంచి గుర్తింపు, ప్రాముఖ్యత లభించిందని అన్నారు. అభివృద్ధి ప్రమాణాలలో దేశంలోని అనేక రాష్ట్రాల కంటే తెలంగాణ ముందు ఉందని, ప్రజల జీవన ప్రమాణాలు క్రమంగా మెరుగు పడ్డాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా అధికారులందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా మంచి పనితీరుతో ముందంజలో ఉందని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు నిరసన



**రాయికల్: సెప్టెంబర్ 17(ప్రజావాణి) :**ప్రజాపాలన ప్రభుత్వంలో త్రాగునీటి కొరకు ప్రజలు తంటాలు పడుతున్న దుస్థితి రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గత 20 రోజుల నుండి త్రాగునీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని సమస్యను పరిష్కరించే నాధుడే కరువయ్యారని మహిళలు ఖాళీబిందెలతో ఆందోళనకు దిగారు. బుధవారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 రోజులుగా నల్లా నీరు రావడం లేదని,వర్షపు నీటిని పట్టుకుని తమ అవసరాలు తీర్చుకుంటున్నామని ఆవేద వ్యక్తం చేశారు.కాగా దగ్గరలో ఉన్న వ్యవసాయ బావులు, వాడుకలలో లేని చేత బావులు నుండి నీరు తెచ్చుకొని త్రాగడంతో విష జ్వరాలు వస్తున్నాయని పంచాయతీ కార్యదర్శికి,నాయకులకు పలుమార్లు విన్నవించుకున్న ఎలాంటి స్పందన లేదని,ఇవాళంటే రేపు,రేపంటే మాపు అని పొంతన లేని సమాధానం చెబుతూ కాలయాపన చేస్తున్నారని, త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ వద్ద రహదారిపై నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి అధికారులు నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖాళీబిందెలను రోడ్డుపై పెట్టి అసహనం వ్యక్తం చేశారు.వెంటనే అధికారులు,నాయకులు స్పందించి త్రాగునీరు సమస్యను పరిష్కరించాలని కోరారు.లేనిచో గంటల తరబడి రోడ్డుపై బైఠాయించి రాకపోకలు స్తంభింపజేసి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఘటన స్థలానికి పంచాయతీ కార్యదర్శి చేరుకొని నీటి సమస్యను రేపటిలోగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

# అన్నదాతలకు అన్నదానం కార్యక్రమం

- కాంపెల్లి కనకేష్ పటేల్.
- కాంపెల్లి కనకేష్ ఆధ్వర్యంలో జగన్నాధపురం రైతువేదికలో రైతులకు భోజన వసతి ఏర్పాటు







**భద్రాద్రి జిల్లా బ్యూరో/పాల్వంచ (మన ప్రజావాణి):** యూరియా బస్తాల కోసం పాల్వంచ మండలం, జగన్నాధపురం గ్రామంలోని రైతు వేదిక వద్ద ఉదయం నుండి క్యూ లైన్లో వేచి ఉన్న పాల్వంచ మండల రైతులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ 3వ రోజు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని దూర ప్రాంతాల రైతులు జగన్నాధపురం రైతు వేదిక వద్దకు యూరియా కోసం ఉదయాన్నే వచ్చి క్యూ లైన్ లో సాయంత్రం వరకు వేచి ఉంటున్నారని, అందుకే వారికి బుధవారంరోజు మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేశానని, మనకి అన్నం పెట్టే రైతుల కడుపు నింపడం చాలా సంతృప్తిగా ఉన్నదని, రైతులు తృప్తిగా భోజనం చేసి మనస్ఫూర్తిగా వారు ఆశీర్వాదాలు, దీవెనలు అందిస్తున్నారని వారు అందించే ఆశీర్వాదాలు, దీవెనలు తనకు చాలా సంతృప్తినిస్తున్నాయని, రాబోయే రోజులలో రైతులు ఇలాగే ఇబ్బంది పడితే వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేస్తానని, ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చూసిన తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, సమాజంలోని సహృదయంగల దాతలు యూరియా బస్తాల కోసం వేచి ఉంటున్న రైతులకు ఏదో ఒక విధంగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్ద, రైతు వేదిక వద్ద ప్రతిరోజు రైతులకు యూరియా అందించాలి. పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్. పాల్వంచ పట్టణ, మండల ప్రాంతంలో 20 వేల మందికి పైగా రైతులు వ్యవసాయం చేస్తున్నారని, పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్దకు, జగన్నాధపురం రైతువేదిక వద్దకు రోజు సుమారు 500 మందికి పైగా రైతులు వచ్చి క్యూలైన్లలో వేచి ఉంటున్నారని పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్ద యూరియ లేకపోవడంతో సరఫరా చేయలేదని 200 మంది పైగా రైతులు ఉదయం నుండి యూరియ ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూస్తు న్నారని, సొసైటీ కార్యాలయం వద్ద కానీ, జగన్నాధపురం రైతువేదిక వద్ద కానీ, రైతులకు ఒక బస్తా యూరియ మాత్రమే ఇస్తున్నారని, ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి చూసి ఆ ఒక బస్తా యూరియా కూడా దొరకక కొంతమంది వెను తిరుగుతున్నారని, 5 ఎకరాలు, 10 ఎకరాలు వ్యవసాయం చేసే రైతుకి ఒక బస్తా యూరియ ఇస్తే ఏమి సరిపోతుందని వారు ఎన్ని రోజులు యూరియ కోసం వేచి ఉండాలని, సంబంధిత అధికారులు శ్రద్ధ తీసుకొని పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్ద, జగన్నాధపురం రైతువేదిక వద్ద రైతులకు ప్రతిరోజు యూరియ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి రైతుకి రెండు యూరియా బస్తాలకు పైగా ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, కొట్టె రాఘవేంద్ర (రవి) గంగాధరి పుల్లయ్య, పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్, గజ్జెల రితిక్, కాంపెల్లి నవీన్, కూరెల్లి మురళి మోహన్, చిన్నకర్పన్ ప్రవీణ్, తోట సతీష్, గిద్దలూరి శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మధిర ప్రజల అందుబాటులోకి నాణ్యమైన గోదావరి ఇసుక..

- ఇందిరమ్మ ఇళ్లకు ఒక ట్రాక్టర్ కి రూ 1100 ఇతరులకు 1300 కి పంపిణీ.
- తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా గోదావరి ఇసుక ఏర్పాటు..
- మధిర స్మశాన వాటిక సర్వేనెంబర్ 424 ఆక్రములపై ఉక్కుపాదం..
- అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు గ్రామ పరిపాలన అధికారులకు బాధ్యతలు..
- ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు సాదా బైనామ భూములుకు పట్టాలు..
- విలేకరుల చిట్ చాట్ లో తాహసిల్దార్ రాంబాబు...




**మధిర మన ప్రజావాణి సెప్టెంబర్ 17** :మధిర నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో భద్రాచలం గోదావరి నుండి నాణ్యమైన ఇసుకను మధిర ప్రజలకు సరసమైన ధరలకు పంపిణీ చేయటం జరుగుతుందని మధిర తాహసిల్దార్ రాంబాబు విలేకరుల చిట్ చాట్ లో పేర్కొన్నారు..బుధవారం మధిర తాహసిల్దార్ రాంబాబు ను రెవెన్యూ పరిధిలో జరుగుతున్న పలు అంశాలపై విలేకరుల చిట్ చాట్ సందర్భంగా తాహసిల్దార్ రాంబాబు మాట్లాడుతూ మధిర ప్రాంత ప్రజలకు నాణ్యమైన గోదావరి ఇసుకను ఇందిరమ్మ లబ్ధిదారులకు రూ 1100 ట్రాక్టర్ ఇసుక ఇతరులకు 1300 రూపాయలు చొప్పున తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో మధిర మార్కెట్ యార్డ్ లో ఇసుక బజార్ ద్వారా అమ్మకాలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఐటీడీఏ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం





**భద్రాద్రి జిల్లా బ్యూరో/భద్రాచలం (మన ప్రజావాణి) :** హైదరాబాద్ సంస్థానం మహారాష్ట్రలో, కర్ణాటక రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలతో కలిపి ఉండేదని, 1947 ఆగస్టు 15న భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చింది కానీ, హైదరాబాద్ సంస్థానంతో పాటు కొన్ని సంస్థానాలు దేశంలో విలీనం కాలేదని, ఈ సంస్థానాల విలీనం కోసం అప్పటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రయత్నాలు చేసి సఫలమయ్యారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.బుధవారం నాడు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ఆవరణలో ఏర్పాటు చేసిన పతాకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి పతాక ఆవిష్కరణ గావించి, జాతీయ గీతం, తెలంగాణ గీతం ఆలపించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షలు, సమస్యలను గుర్తించి వాటికి సరైన పరిష్కారం చూపి, సమాజాన్ని సమానత్వం, న్యాయం అభివృద్ధి దిశగా నడిపించడం ప్రజాపాలన యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ ప్రజా పాలన సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 78వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నాం కాబట్టి బుధవారం రోజును జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. 1948, సెప్టెంబర్ 17న భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర భారత వనిలో 60 ఏళ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగ అవతరించిన తెలంగాణలో గిరిజన సంక్షేమం కోసం ఐటీడీఏలు నెలకొల్పడం జరిగిందని ఆయన అన్నారు. ముఖ్యంగా కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజనుల కుటుంబాలకు, గిరిజన విద్యార్థిని విద్యార్థులకు, పివిటిజి కుటుంబాలకు, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా యూనిట్ అధికారులు కృషి చేయాలని, విద్యా, వైద్యం, మౌలిక వసతులు, గిరిజన రైతులకు వ్యవసాయం కొరకు కరెంటు, బోరు, మోటారు, గిరిజన యువతి యువకులకు వృత్యంతర శిక్షణలు, సబ్సిడీపై ట్రైకార్ రుణాలు, మత్స్యకారులకు సొసైటీ రుణాలు, పోడు భూములకు పట్టాలు, రైతుబంధు రుణాలు, సౌర జలవిద్యుత్ కనెక్షన్లు ఇప్పించుట కొరకు జీవనోపాధికి సంబంధించిన ఇతర ఆర్థిక ప్రయోజనాలు అర్హులైన గిరిజనులు అందరికీ అందే విధంగా యూనిట్ అధికారులు సిబ్బంది కృషిచేసి వారి యొక్క మన్ననలు పొందాలని తెలుపుతూ, ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న యూనిట్ అధికారులకు, ఐటీడీఏ సిబ్బందికి, వైద్య శాఖ సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో సున్నం రాంబాబు, ఎస్ఓ భాస్కరన్, డిఈ హరీష్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏటిడివో అశోక్ కుమార్, మేనేజర్ఆది నారాయణ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జెడిఎఫ్ హరికృష్ణ, స్పోర్ట్ మాస్టర్ చలపతి, బిక్ష, ఐటీడీఏ విభాగంలోని పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సొంత ఇళ్ళు కోసము పీఎం ఎ వై ( యు)

- రెండు సెంట్లు స్థలం ఇస్తాం
- పి ఎం ఏ వై (యు),అంగీకార్ బ్రోచర్ ను ఆవిష్కరించిన కమిషనర్ నడిపేన రామారావు



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ హౌసింగ్ నకు సంబంధించిన ఒక కార్యక్రమంలో అంగీకార్-2025 బ్రోచర్ ను కమిషనర్ నడిపేన రామారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ఇల్లు లేని పేదవారికి సొంత ఇల్లు కోసం పి ఎం ఏ వై (యు)పట్టణ ప్రాంతాల్లో 2.0 సెంట్లు భూమిని కేటాయించడం జరుగుతుందని, అలాగే పి ఎం ఏ వై (యు) క్రింద గతంలో వివిధ దశలలో ఆగిపోయిన ఇళ్లను పూర్తిచేసి గృహప్రవేశం చేయాలని తెలియజేశారు. అందులో గతంలో ఆగిపోయిన బిల్లుల ను కూడా పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ప్రధానమంత్రి సూర్యఘర్ ఉపయోగించి విద్యుత్ సౌకర్యం పొందాలని తెలియజేశారు. సొంత ఇల్లు లేని వారికి ప్రభుత్వం వారు ఇల్లు ఇచ్చి పేదవాడి సొంత ఇంటి కల పిఎం ఏ వై (యు),ద్వారా నెరవేర్చుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిట్కో సిబ్బంది, మెప్మా సిబ్బంది మరియు హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి మరొకరి ప్రాణాలను కాపాడండి...





- బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్.

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 17 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** భారతీయ జనతా యువ మోర్చ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా పక్షంలో భాగంగా స్థానిక బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 72 మందికి పైగా రక్తదాతలు రక్తనాళం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేస్తూ నరేంద్ర మోడీ దేశాన్ని ఎంతగానో అభివృద్ధి చేశాడో ప్రపంచంలోనే భారతదేశానికి ఘనమైన కీర్తి ఇచ్చిన మహోన్నత వ్యక్తి నరేంద్ర మోడీ జీ ఆయన చేసిన అభివృద్ధి పనులను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం , సేవ పక్షం జిల్లా కన్వీనర్ పడమటి జగన్మోహన్ రెడ్డి , బుల్లెట్ మాధురి చంద్ర , సేవ పక్షం పట్టణ కన్వీనర్లు కొల్లూరు సతీష్ , కొలిచేలిమా మల్లికార్జున్ , ఇండ్ల సత్యవతి , కానుగుంట్ల రమేష్ , బిజెపి సీనియర్ నాయకులు పాశం భాస్కర్ , నర్ల నర్సింగ్ రావు , పోతంశెట్టి రవీందర్ , కొప్పుల యాదిరెడ్డి , కాదురి అచ్చయ్య , వంగవీటి విజయభాస్కర్ రెడ్డి , సుర్వి శ్రీనివాస్ , జైనపల్లి శ్యాం సుందర్ రెడ్డి , పట్నం శ్రీనివాస్ , గూడూరు నరోత్తం రెడ్డి , తడిసిన మల్లారెడ్డి , వైజయంతి , మంగ నరసింహారావు , ఉదరి లక్ష్మి సతీష్ , గౌలికర్ కిషన్ జి తోపాటు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు దిడ్డీ బాలాజీ , వెంకట్ రెడ్డి , చంద్రశేఖర్ తోపాటు రక్తదాతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

- 16వ వార్డ్ బూత్ లో జాతీయ జెండానుఎగురవేసినఅధ్యక్షులు పుల్లూరి ప్రశాంత్





**జమ్మికుంట సెప్టెంబర్ 17 (ప్రజావాణి):**జమ్మికుంట మున్సిపాలిటీ 16వ వార్డ్ 203 బూత్ లో అధ్యక్షులు పుల్లూరి ప్రశాంత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా పురస్కరించుకోవడం జరిగింది తాను మాట్లాడుతూ ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ, మరట్వాడ ,కర్ణాటక ప్రాంతాల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగుతుంది ఒకవైపు దేశ్ముఖ, జగిర్ధర్, దొరల వెట్టి చాకిర్లో ప్రజలు మగ్గిపోతుంటే మరోవైపు నిజాం నవాబ్ మీరు ఉస్మాన్ అలీ ఖాన్ అండతో రజాకార్లు చెలరేగి పోయారు దీంతో అప్పటి హోంశాఖ మంత్రి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ నిర్ణయం తీసుకున్నారు 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థనాన్ని ముట్టడించింది దీనికి ఆపరేషన్ పోల్ లేదా పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు ఆ తర్వాత సెప్టెంబర్ 17న నిజాం నవాబ్ లొంగుబాటు ప్రకటన చేశారు ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చింది హైదరాబాద్ రాష్ట్రం ఏర్పడింది అందుకే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు శనిగరపు రవి బూత్ సోషల్ మీడియా ఇన్చార్జి మారపల్లి శివ సభ్యులు అనీల్, రెడ్డి ,శ్రీనివాస్, సందీప్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు




**రాయికల్:సెప్టెంబర్ 17 (ప్రజావాణి):**రాయికల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఇందులో భాగంగా విశ్వకర్మ పూజ,హోమము కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ సృష్టికి పూర్వమే విశ్వకర్మ నిర్గుణాకారంలో ఉద్భవించారని, పంచభూతాలు ఏర్పడక ముందే విశ్వకర్మ ఉన్నారని శ్రీకృష్ణుడికి ద్వారకను, ధర్మరాజుకు ఇంద్రప్రవస్థను, శివుడికి స్వర్ణలంకను నిర్మించిన విశ్వకర్మ ప్రసిద్ధి చెందారని గుర్తు చేశారు.అనంతరం సంఘ సభ్యులచే అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజోజి మురళి,ప్రధాన కార్యదర్శి ఏనుగుర్తి శంకర్,కోశాధికారి గట్టుపెల్లి నరేష్ కుమార్, ఉపాధ్యక్షులు సంకోజి అశోక్,పురోహితులు గట్టుపెల్లి రమేష్ కుమార్, పిప్పోజీ మహేందర్ బాబు, చింతల అజయ్ కుమార్ సంఘ సభ్యులు,మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయి సదన్ మానసిక వికలాంగుల పాఠశాలలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు

- **బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్**






**జమ్మికుంట సెప్టెంబర్ 17 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణంలో సాయి సదన్ మానసిక వికలాంగుల పాఠశాలలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం బిజెపి మండల నాయకులు గాదే మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి జమ్మికుంట మాజీ సర్పంచ్ సురేందర్ రాజ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రపంచంలో అన్ని రంగాలలో మొదటి స్థానంలో తీసుకురావడంలో ఆశ్లేష కృషి చేశారని వారు కొనియాడారు. ప్రపంచ గురువుగా దేశ ఔన్నత్యాన్ని దేశ సమగ్రతను కాపాడడంలో తనదైన ముద్రను, నాయకత్వ లక్ష్యాన్ని పునికి పుచ్చుకొని భారతదేశాన్ని శత్రుదేశాల కాపాడడంలో నిరంతరం కష్టపడుతూ భారతదేశాన్ని ఆదర్శంగా నిలిచారని వారు కొనియాడారు. గుజరాత్ రాష్ట్రంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన మోడీ భారతదేశ ప్రధాని కావడం ఎంతో గర్వ కారణంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు. దేశభక్తి పునికి పుచ్చుకొని ఆర్ఎస్ఎస్ లో కార్యకర్తగా చేరి ఎన్నో ఉన్నత పదవులు అధిరోదించిన మహోన్న నేత అని వారు కొనియాడారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక రంగాన్ని అగ్రరాజ్యాల పోటీకి నిలిపిన పరిపాలన దక్షుడిగా వారు దేశానికి ఎన్నో సేవలు అందించాలని వారు గుర్తు చేశారు మోడీ పరిపాలనలో భారతదేశంలో అనేక నూతన సంస్కరణను చేపట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఈటల అభిమానులు,నరేందర్, రాచపల్లి వెంకటేష్,రాములు, నిమ్మల శంకర్ పొట్యాల మల్లేష్, కొమురయ్య రాజు, మధుకర్, ప్రవీణ్, సుధాకర్, కుమార్, సమ్మిరెడ్డి, హబీబ్, శేఖర్, మహేంద్ర చారి, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో మద్దిరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు...

- **విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసిన రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.**
- **పాల్గొన్న జిల్లా అధికారులు విశ్వకర్మ సంఘాల నాయకులు.**




**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 17 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ శిల్పిగా , దేవ శిల్పిగా మహానగరాలను సృష్టించిన మహోన్నత కర్తగా ఆరాధించబడుతున్న శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం "జయంతి" వేడుకలను బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , బీసీ వెల్ఫేర్ అధికారి సాహితి , విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు , చిత్రం పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.

## బిజెపి కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం...

- **పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్.**



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 17 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి:**యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ నేడు ఈ ప్రాంత ప్రజలు పండగలా జరుపు కుంటున్నటువంటి జిల్లా ప్రజలకు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనాటి నిజాం ప్రభుత్వా నియంతృత్వం రజాకార్ల ఆకృత్యాలతో ఈ ప్రాంతం నలిగి పోయిందన్నారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వారి పోరాటాలను త్యాగాలను కొనియాడారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆపరేషన్ పోలో పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వాన్ని కూడా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కాటూరి అచ్చయ్య , కొప్పుల యాదిరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి , జిల్లా కార్యదర్శిలు తడిసిన మల్లారెడ్డి , వైజయంతి , మేడి కోటేష్ , సీనియర్ నాయకులు సుర్వి శ్రీనివాస్ , మాయ దశరథ , పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం , జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగ నరసింహారావు , మీడియా కన్వీనర్ ఆప్టర్ రామకృష్ణ , మాజీ కౌన్సిలర్ ఊదరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష...

- **రహదారి భద్రతా చర్యలు కీలకమైనవి.**
- **ప్రజల ప్రాణాలను కాపాడటానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలి.**
- **సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**





**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 17 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**
జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం , విలువైన ప్రాణాలను కాపాడటానికి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధ వారం రోజు కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని , ప్రతి శాఖ సమిష్టిగా పని చేయాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను "బ్లాక్ స్పాట్లు" గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. మానవ తప్పిదాలు , వాహనాలు , అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్ , స్టడ్స్ , సూచిక బోర్డులు , బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ఇరువైపులా పెద్దగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. పెద్ద చెట్ల వలన లైటింగ్ కనిపించకుండా ఉంటుందన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని , వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. జిల్లా లో ధర్మోజి గూడెం క్రాస్ రోడ్డు , కొయ్యలగూడెం బస్సు స్టాప్ , వలిగొండ ఎక్స్ రోడ్ , అనంతారం బ్రిడ్జి , మోత్కూర్ పాటిమట్లల ఎక్స్ రోడ్ వంటి ప్రదేశాలలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుంటాయని, అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి , యస్. ఈ రవీందర్ , జిల్లా రోడ్లు భవనాల అధికారి సరిత , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆఫీసు ముందు తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

- **జాతీయ జెండాను ఎగురవేసిన పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో**





**జమ్మికుంట సెప్టెంబర్ 17 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట బిజెపి పార్టీ ఆఫీసు ముందు పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు, భారతదేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15 వచ్చినప్పటికీ తెలంగాణ ప్రజలకు పదమూడు నెలల తర్వాత అంటే 1948 సెప్టెంబర్ 17 న ఆనాటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అప్పటి హైదరాబాద్ సంస్థానాన్ని కేంద్రంగా పరిపాలించిన నిజాం, రజాకార్ల పై ఆపరేషన్ పోలో పేరుతో పోలీసు యాక్షన్ మొదలు పెట్టి హైదరాబాద్ ని ముట్టడించారు, కేవలం మూడు రోజుల్లోనే నిజాం నవాబు తన ఓటమిని అంగీకరించి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు మోకరిల్లాడు, అదే రోజు తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేసారు, కానీ తెలంగాణ ప్రజలకు చరిత్ర దాచిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమ సమయంలో సెప్టెంబర్ 17 అధికారికంగా జరపాలని కొట్లాడిన కేసిఆర్ గారు అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం కొన్ని వర్గాల ఓట్ల కోసం విమోచన దినోత్సవాన్ని విస్మరించారు, కేంద్ర ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవాన్ని జరుపుతున్న ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా ఓటు రాజకీయం చేస్తుందని, రేపు రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరిపి, దీని చరిత్ర పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామని తెలిపారు, ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## టిఎల్ఎం మేళలో కల్చరల్ పోటిలలో పాల్గొన విద్యార్థులకు బహుమతులు





**భద్రాద్రి జిల్లా బ్యూరో/భద్రాచలం (మన ప్రజావాణి) :** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టిఎల్ఎం మేళలో విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించిన వివిధ రకాల కల్చరల్ పోటిలలో పాల్గొని గెలుపొందిన వారికి నగదు రూపంలో, ప్రశంసా పత్రం, మెమొంటోలతో సత్కరించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.మంగళవారం నాడు రాత్రి ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఒక నిమిషం వ్యాఖ్యానం, ఏకపాత్రాభినయం, కవితలు/పద్యాలు/ఉపన్యాసాలు మరియు నాటక పోటీలలో దాదాపు 120 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని, అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాలో ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసిన అనంతరం. ఆయన మాట్లాడుతూ క్రీడలలో కానీ, ఇటువంటి పోటీలలో గెలుపు, ఓటములు అనేటివి సహజమని, ఓటమి చెందినంత మాత్రాన నిరుత్సాహపడకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల వివిధ కళారూపాల ప్రదర్శనలు, నాటికలు చాలా బాగున్నాయని అన్నారు. టిఎల్ఎం మేళలో డివిజన్ స్థాయిలో ఎంపికై జిల్లా స్థాయిలో విద్యకు సంబంధించి ప్రదర్శించిన వివిధ కళాఖండాలు ఆకట్టుకున్నాయని, ఉపాధ్యాయులు రూపొందించిన ఇటువంటి కళాఖండాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని అన్నారు. డివిజన్ స్థాయిలో, జిల్లాస్థాయిలో బోధనకు సంబంధించిన వివిధ చిత్రాలను తయారుచేసిన ఎంపిక కాని ఉపాధ్యాయులు ఆ చిత్రాలతోనే విద్యార్థినీ విద్యార్థులకు సులభ పద్ధతిలో అర్థమయ్యేలా ఆచరణలో పెట్టాలని అన్నారు. నిర్వహించిన పోటీలలో గెలుపొంది అవార్డులు తీసుకున్న విద్యార్థిని విద్యార్థులు వ్యాసరచన పోటీలలో ప్రణీత ఏజి హెచ్ఎస్ భద్రాచలం మొదటి బహుమతి 1000, సౌజన్య రెండవ బహుమతి 500, ఏజి హెచ్ఎస్ కల్లూరు, ఒక నిమిషం స్పీచ్ మేఘన గురుకులం కళాశాల భద్రాచలం మొదటి బహుమతి 1000, ఇందు ఏజి హెచ్ఎస్ రామచంద్రునిపేట, రెండవ బహుమతి 750, సత్యానిక గురుకులం కళాశాల సుదిమల్ల మూడో బహుమతి 500, డ్రామా నాటికలో మొదటి బహుమతి వర్షిత బిందు టిడబ్ల్యూ యుపిఎస్ పృధ్విరాజ్ నగర్ మొదటి బహుమతి 3000, జశ్విత ఏజి హెచ్ఎస్ రేకుపల్లి రెండవ బహుమతి 2000, ఏకపాత్రాభినయం సుచిత్ర ఏజిహెచ్ఎస్ రేగుబల్లి మొదటి బహుమతి 1500, ఉపేంద్ర ఏహెచ్ఎస్ ముళ్ళపోచారం రెండవ బహుమతి 1000, అశ్విత ఏజి హెచ్ఎస్ బూర్గంపాడు మూడో బహుమతి 500, ఉపన్యాస పోటీలలో అవంతి ఏజి హెచ్ఎస్ కే రేగుబల్లి మొదటి బహుమతి 1000, భార్గవి ఏజి హెచ్ఎస్ రెండవ బహుమతి 500, టిఎల్ఎం మేళ తెలుగు సబ్జెక్ట్ అనసూయ మొదటి బహుమతి 5000, అప్పుడప్పుడు భారతి రెండవ బహుమతి 3000, రాములు మూడవ బహుమతి 2000, గణితం సబ్జెక్టుకు నాగరాజు, సుధీర్ కుమార్ మొదటి బహుమతి 5000, పున్నారావు,రామకృష్ణ రెండో బహుమతి 3000, భాస్కర్ రావు, కృష్ణకుమారి మూడో బహుమతి 2000, ఇంగ్లీష్ సబ్జెక్ట్ భారతి మొదటి బహుమతి 5000, రమేష్ రెండవ బహుమతి 3000, రఘునందన రావు మూడో బహుమతి 2000 పారితోష్కాన్ని నగదు రూపంలో అందించి గెలుపొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ ఓ భాస్కరన్, ఏసీఎంఓ రాములు, రమేష్, ఏటిడివోలు అశోక్ కుమార్, రాధమ్మ, జిసిడిఓ అలివేలు మంగతాయారు, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంధుల పాఠశాల నిర్మాణానికి పక్కా ప్రణాళిక తయారు చేయాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **అంధులకు స్కూల్ ఏర్పాటుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి, మన ప్రజావాణి :**అంధుల పాఠశాల నిర్మాణానికి పక్కా ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అంధులకు స్కూల్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జెడ్పీ సిఈఓ., విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అంధులకు పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. అంధుల పాఠశాలలో అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అన్నారు. టాయిలెట్స్ సమీపంలో ఉండేలా చూడాలని, అంధుల భద్రత దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణం జరగాలని, పాఠశాలల్లో అంధులకు విద్యతో పాటు కంప్యూటర్ స్కిల్స్ అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పాఠశాలల్లో అంధ విద్యార్థులకు అవసరమైన లిపి పాఠ్యాంశ పుస్తకాలు అందుబాటులో పెట్టాలని, పాఠశాలల్లో సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ నుంచి అంధుల పాఠశాలకు త్రాగునీటికనెక్షన్ అందించాలని, పాఠశాలలో సంప్ నిర్మాణం చేపట్టాలని, మోటార్ ఏర్పాటు చేయాలని అన్నారు.అంధుల పాఠశాలకు విద్యుత్ సరఫరా పనులు పకడ్బందిగా ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఉండాలని అన్నారు. పాఠశాలల్లో వినియోగించే ఫర్నీచర్ అంధులకు ఉపయోగపడేలా ఏర్పాటు చేయాలని, పాఠశాలలో పూర్తి నాణ్యమైన వస్తువులు మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలల్లో అంధులు నడిచేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మలక్ పేట లోని అంధుల పాఠశాలను, దేవనార్ పాఠశాలను అధికారులు సందర్శించి ఖమ్మం జిల్లాలో చిన్న స్థాయిలో అంధుల పాఠశాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, సి.ఎం.ఓ. ప్రవీణ్ , స్పెషల్ ఎడ్యుకేటర్ రాకేష్, పంచాయతీరాజ్ ఏఈ చిరంజీవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక
గురువారం, సెప్టెంబర్ 18 , 2025


# కళా ఉత్సవ్ విజేతలు జాతీయస్థాయిలో రాణించాలి

● జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్.




**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి :** జిల్లాస్థాయిలో విజేతలై రాష్ట్రస్థాయికి ఎన్నిక కాబడిన కళా ఉత్సవ విజేతలు మంచి సామర్థ్యాన్ని ప్రదర్శించి, జాతీయస్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. జిల్లాస్థాయి కళా ఉత్సవం ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కళలు పిల్లలలో మానసిక ఆనందాన్ని నింపడమే కాక అనేక రకాలైన నైపుణ్యాలను పెంపొందిస్తాయని, మన సంస్కృతి సాంప్రదాయాలకు వారదులుగా నిలబడతారని తెలిపారు. రెండవ రోజు విజేతలకు బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాస్థాయి కళా ఉత్సవ్ విజేతలకు శుభాభినందనలు తెలియజేస్తూ, విజయవంతం అవ్వడానికి కృషిచేసిన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు నాగరాజశేఖర్, సతీష్ కుమార్, సైదులు పాల్గొన్నారు.

రెండవ రోజు విజేతలు:
విజువల్ ఆర్ట్స్ త్రీడి:
ప్రధమ: బి. సుగంధిని, నవభారత్ పబ్లిక్ స్కూల్
ద్వితీయ: బి.హర్షిత, బిపిఎల్ స్కూల్ సారపాక
విజువల్ ఆర్ట్స్ గ్రూప్‌బీ
ప్రధమ: కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి
ద్వితీయ: నవభారత్ పబ్లిక్ స్కూల్ పాల్వంచ
గాత్ర సంగీతం సోలో
ప్రధమ: సేవిత శ్రీ వైష్ణవి, నవభారత్ పబ్లిక్ స్కూల్
ద్వితీయ: కే.శ్రీనిధి, బిపిఎల్ స్కూల్ సారపాక,
గాత్ర సంగీతం గ్రూప్
ప్రధమ: నవభారత్ పబ్లిక్ స్కూల్ పాల్వంచ
ద్వితీయ: బిపిఎల్ స్కూల్ సారపాక
వాద్య సంగీతం–మెలోడీ
ప్రధమ: డి. భావన, అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్ అశ్వాపురం
ద్వితీయ: ఎం.వర్షిత్, రెజీనా కాన్వెంట్, పాల్వంచ
ప్రోత్సాహక బహుమతి: ఎం ప్రణవ్ కుమార్, త్రివేణి స్కూల్
వాద్య సంగీతం –రిథమిక్
ప్రధమ: జి అభినవ్ భవన్, అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్ అశ్వాపురం
వాద్య సంగీతం గ్రూప్:
ప్రధమ: అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్ అశ్వాపురం
సాంప్రదాయ కథలు:
ప్రధమ: తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ భద్రాచలం
ద్వితీయ: నవభారత పబ్లిక్ స్కూల్ పాల్వంచ

ఈ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే కళా ఉత్సవ పోటీల్లో పాల్గొంటారని డీఈవో తెలిపారు.

# మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**మన ప్రజావాణి//కోనరావుపేట, సెప్టెంబర్ -17:** తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని కోనరావు పేట మండల మార్కెట్ కమిటీ ఆధ్వర్యం లో చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య నిజామాబాద్ గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవం తెలంగాణ చరిత్రలో గర్వకారణమైన రోజు అని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాదు సంస్థానం భారతదేశంలో కలిసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేస్తుందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు, ప్రజా పోరాట యోధుల త్యాగం వల్లే నేడు ప్రజాస్వామ్య విలువలు స్థిరపడ్డాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజలే పాలకులు, ప్రజలే అధిపతులు అనే స్ఫూర్తిని ఈ రోజు అందరికీ గుర్తు చేస్తుందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పట్ల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాల్లపెల్లి ప్రభాకర్, డైరెక్టర్లు ముత్యాల శ్రీనివాసరెడ్డి,సాసల మల్లేశం,గొట్టిపర్తి లత రామచంద్రం,ఇస్లావత్ వాల్యానాయక్,అజీమ్ పాషా, ఉప్పల రాజు,బాశెట్టి నాగరాజు,గార్లు మరియు ఆఫీస్ సిబ్బంది షెఫీ,రమేష్ రజిత పాల్గొన్నారు...

# జిల్లాలో స్వాస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం...

- సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2 వరకు కొనసాగుతుంది.
- ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలి.
- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
- జిల్లాలోని మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు.
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.
- స్వాస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ ద్వారా జిల్లాలోని మహిళలకు మెరుగైన వైద్య సేవలు.
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్.





**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 17 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** భారత ప్రభుత్వం ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం "స్వాస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమ దేశ వ్యాప్తంగా 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 నిర్వహించాబడును. ఈ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బుధవారం రోజు భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు 8 ప్రత్యేక వైద్య విభాగాల నిపుణులచే వైద్య పరీక్షలు , చికిత్సలు అందించబడు తున్నాయి. ఈ పథకాన్ని ప్రతి మహిళలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబంలోని సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండగలరని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలోని మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరాలు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , పట్టణ ఆరోగ్య కేంద్రం , బస్తి దవాఖానలలో , ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు , సామాజిక ఆరోగ్య కేంద్రాలు , జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8 రకాల స్పెషలిస్టు వైద్యుల సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ మెడికల్ క్యాంపు లు 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 నిర్వహించాబడుతుందని తెలియజేశారు. ముఖ్యంగా ప్రజా ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది ముందుగా ఈ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నోటి క్యాన్సర్ , బ్రెస్ట్ క్యాన్సర్ , సర్వికల్ క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే త్వరగా చికిత్స చేయించు కొని నయం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. క్యాన్సర్ మొదటి దశలో గుర్తించడం చాలా ముఖ్యం అని , గుర్తించడంలో ఆలస్యం జరిగితే వ్యాధి ముదిరి చికిత్సలో ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. అలాగే మహిళా సంఘాల ప్రతినిధులు , మహిళలు అందరూ ఈ సేవలను వినియోగించుకొని ఆరోగ్య చికిత్సలు పొందాలని పిలుపునిచ్చారు.

ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా స్క్రీనింగ్ , అవసరమైన మందులు కూడా అందించబడతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ఈ పథకంలో భాగంగా స్వాస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలో మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎనిమిది రకాల స్పెషలిస్టు డాక్టర్ల సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి మహిళలు ఈ ఆరోగ్య సేవలను వినియోగించు కొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆయన పిలుపు నిచ్చారు. అధిక రక్తపోటు "హై బీపీ" మధుమేహం (షుగర్) , ఓరల్ క్యాన్సర్ , బ్రెస్ట్ క్యాన్సర్ , సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు. క్షయ వ్యాధి (టిబి) పరీక్షలు చేయడం , సికెల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించడం. సికెల్ సెల్ డిసీజ్ కార్డుల జారీ , కౌన్సెలింగ్ అందించడం. గైనకాలజీ , నేత్ర , ఈఎన్టీ , డెర్మటాలజీ , సైకియాట్రీ , డెంటల్ సర్జన్ మొదలైన వైద్యులు శిబిరాల్లో పరీక్షలు నిర్వహించడం. యువత , మహిళలకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించ బడతాయి. రక్తహీనత నివారణకు అవసరమైన జాగ్రత్తలపై యుక్త వయసులో ఉన్న అమ్మాయిలకు అవగాహన కల్పించడం , పలు ఆరోగ్యపరమైన అంశాలపై యువతకు చైతన్యం కల్పించడం జరుగుతుంది. కేవలం ప్రభుత్వ ఆసుపత్రులు మాత్రమే కాకుండా ప్రైవేటు ఆసుపత్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతాయి. మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ కార్యక్రమం విస్తృతంగా కొనసాగనుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మనోహర్ తెలిపారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిసిన గ్రామసేవా సమితి కార్యవర్గ సభ్యులు



**రాయికల్:సెప్టెంబర్ 17 (ప్రజావాణి)** :రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సేవా సమితి కమిటీ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్, ఉపాధ్యక్షులు ఒరగంటి శేఖర్, క్యాషియర్ కొక్కు శ్రీను మరియు ఇతర కమిటీ సభ్యులు జీవన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి కమిటీ సభ్యులను అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గ్రామ సమస్యలు ఏవైనా సరే, వాటిని నా దృష్టికి తీసుకురావాలని మీ గ్రామ సమస్యల పరిష్కారానికి సహకరిస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ ప్రైమ్ స్కూల్ లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**కోదాడ సెప్టెంబర్ 17,మన ప్రజావాణి :** జోనల్ ఇంచార్జ్ స్నేహలత ఆధ్వర్యంలో ఎస్సార్ ప్రైమ్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశం మేరకు ఈరోజు రాష్ట్ర పండుగ ప్రజా పాలన దినోత్సవము సందర్భంగా ప్రిన్సిపల్ పుల్లయ్య తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలను సమర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పుల్లయ్య మాట్లాడుతూ నేటి విద్యార్థులు విద్య,ఉద్యోగ,%ష%ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని సాధికారత సాధించాలని కోరుకున్నారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో యువకుడు మృతి



**రాయికల్:సెప్టెంబర్17(ప్రజావాణి) :** రాయికల్ పట్టణంలో విషాదం చోటుచేసుకుంది. పట్టణ స్థానిక యువకుడు కోరుట్ల గణేష్(33) గుండెపోటుతో మృతిచెందాడు. బుధవారం ఉదయం ఇంట్లో ఉన్న సమయంలో గణేష్ అకస్మాత్తుగా కుప్పకూలగా కుటుంబ సభ్యులు సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధృవీకరించారు. గణేష్ మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వాస్తవా చరిత్ర వక్రీకరించే బిజెపిని తరిమి కొట్టండి

● సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్




**జమ్మికుంట సెప్టెంబర్ 17 (ప్రజావాణి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపిని తరిమి కొట్టాలని సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా స్థానిక మోత్కులగూడెం అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందిఅనంతరం సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట చరిత్రను వక్రీకరించి రాజకీయంగా వాడుకోవాలని బిజెపి కుట్ర చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలో పోరాటం ఎందుకోసం జరిగింది అనేది పోరాటంలో పాల్గొన్న ప్రజలను అడిగితే తెలుస్తుంది. కానీ ఆ పోరాటంలో పాల్గొనని బీజేపీకి ఏం తెలుస్తుంది? కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 1946 నుండి1951 వరకు జరిగింది. ఈ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు వీర మరణం పొందారు. ఈ పోరాట ఫలితంగా భూస్వామి నుండి కమ్యూనిస్టు ఎర్రజెండా పార్టీ పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచింది వేలాది గ్రామాలను గ్రామ స్వరాజ్యాలుగా ప్రకటించింది. ఈ సాయిధ పోరాటాన్ని తట్టుకోలేక నిజాం ప్రభుత్వం తోక ముడుచుకొని నెహ్రూ దగ్గర చీకటి ఒప్పందం చేసుకుని విలీనం చేయడం. నీ బాంచన్ దొరకాళ్లు మొక్కుతా దొర అన్న పేద ప్రజలతో బందుకు పట్టించి భూస్వాములను తరిమికొట్టించింది నిజాం జమీందారును భూస్వాములను నీ గోరి కడతాం కొడకా అని. లక్షలాదిమంది ప్రజలు ఐక్యం చేసి జమీందారులను తరిమింది ఎర్ర జెండా. ఈ పోరాటం కుల మతాలకు అతీతంగా జరిగిన భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటమిది. ఇంతటి ఘన చరిత్ర కలిగిన పోరాటాన్ని హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించేందుకు బిజెపి నీచానికి ఒడిగట్టింది, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఇచ్చిన ఆశయాలు నెరవేరలేదు పేద బడుగు బలహీన వర్గాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. అందుకే కమ్యూనిస్టు పార్టీ వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల ఆశయాలు సాధించేందుకు వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారుఈ కార్యక్రమం లో సీపీఎం మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, బాసిరా సంపత్ రావు, వద్లూరు కిషోర్ కుమార్, దండి సతీష్, సల్ల కుమార్, సిరికొండ పోచయ్య, సల్ల సంపత్ ఎం కిరణ్, గిరవేణి రాజు, మధునయ్య, తదితరులు పాల్గొన్నారులి

# రాంపెల్లి వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించిన

● కాంగ్రెస్.పార్టీఇంచార్జ్.వోడితలప్రణవ్ బాబు దేశిని కోటి



**జమ్మికుంట సెప్టెంబర్ 17 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణంలో కొత్తపల్లి ఏరియాలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన రాంపెల్లి వెంకటలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వోడితలప్రణవ్ బాబు వారి వెంట దేశిని కోటి పొన్నగంటి మల్లయ్య సుంకరి రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్ యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ పథకాల అనిల్ ప్రవీణ్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు

# సిరిగద్దె ఉపేందర్ ను పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి మన ప్రజావాణి:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల బీసీ నాయకుడు మాజీ సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్ తల్లిదండ్రులు సిరిగద్దె రాజమ్మ, ముత్తయ్య, అనారోగ్య కారణముతో ఇటీవల మృతిచెందగా బుధవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తిరుమలయపాలెం పర్యటనలో భాగంగా ఉపేందర్ స్వగృహానికి వెళ్లి వారి తల్లిదండ్రుల చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఉపేందర్ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ జిల్లా సీనియర్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ గుగ్గిల అంబేద్కర్ షేక్ సైఫుద్దీన్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ చీమ లక్ష్మయ్యా షేక్. సైదా పోలేపొంగు నరసింహారావు వెన్నం సుధాకర్ రెడ్డి జాల కిరణ్. చావ సాంబయ్య గునుటేటి రాము కర్నాటి రాజేంద్రప్రసాద్ పిచ్చయ్య వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

# గోశాలను సందర్శించిన హండే కలూర్ స్కూల్ విద్యార్థులు..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సెప్టెంబర్ 17:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేద్రం లో ఉన్న గోశాలను బుధవారం రోజున హండే కలూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు గోశాల నిర్వహణ, పశువుల సంరక్షణ, పాలు ఉత్పత్తి విధానం వంటి విషయాలను నిర్వాహకులు వివరించారు.పిల్లలు గోశాలలోని ఆవులు, దూడలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. పశువుల పట్ల మానవతా దృక్పథం పెంపొందించుకోవడంతో పాటు, పర్యావరణ పరిరక్షణలో గోశాల ప్రాధాన్యం గురించి అవగాహన పొందారు.గోశాల యాజమాన్యం మాట్లాడుతూ, ఇలాంటి సందర్శనలు చిన్నారుల్లో సహజ వనరుల పరిరక్షణ, పశుసంవర్ధకంపై ఆసక్తి పెంచుతాయని అభిప్రాయపడ్డారు.

## హైకోర్టు న్యాయవాది నవీద్ ఉద్దీన్ ను ఫిదా బాయ్స్ మోమిన్ పుర ఆధ్వర్యంలో ఘన సన్మానం



**కోరుట్ల,సెప్టెంబర్ 17 (ప్రజా వాణి)**కోరుట్ల పట్టణం లోనీ మోమిన్ పుర 4వ వార్డు లో ఫిదాబాయ్స్ గ్రూప్ తరపున అబ్దుల్ రహీం ఎం ఐ ఎం పార్టీ మోమిన్ పుర 4వ వార్డు ఇంచార్జ్ నాయకత్వంలో గ్రూప్ సభ్యులు పట్టణానికి చెందిన అహ్మద్ మోహిద్దీన్, ఆరిఫ్ పాషా మాజీ అధ్యక్షులు రేషన్ డీలర్స్ అసోసియేషన్ కోరుట్ల ను తన బీ ఏ ఎల్ ఎల్ బీ విద్యను పూర్తి చేసుకుని తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా తన సేవలు ప్రారంభించినందుకు గాను నేటి రోజున వారికి పూల దండల తో శాలువాతో సన్మానిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేషారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహీం ఎం ఐ ఎం 4వ వార్డు ఇంచార్జ్ నాయకులు మాట్లాడుతు సమాజంలో న్యాయవాది వృత్తికి చాలా గౌరవం ఉందని, న్యాయాలయం (కోర్ట్) లో అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం అన్యాయానికి ఓడించే శక్తి కేవలం న్యాయవాదులకు మాత్రమే ఉంటుందని, సమాజంలో ఎవరికైనా అన్యాయం జరిగినప్పుడు వారు కోర్టును ఆశ్రయిస్తారు అక్కడ వారికి న్యాయం జరిగేలా తమ వాదనలను జరిగిన అన్యాయాన్ని న్యాయమూర్తి కి వద్ద వివరించి బాధితులకు న్యాయం జరిగేలా చూసేవారు కేవలం న్యాయవాదులు మాత్రమే అని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే అడ్వకేట్ అహ్మద్ మోహియోద్దీన్ చాలా కష్టపడి ఉన్నత విద్యను చదివి నేటి రోజున న్యాయవాదిని అవుతూ రాష్ట్ర ఉన్నత న్యాయాలయం హై కోర్ట్ లో సేవలు అందిస్తూ కోరుట్ల పట్టణానికి మంచి పేరు తెచ్చినందు కు వారికి ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు.వారు తమ సేవలు అందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని అల్లాహ్ తాలతో దువా చేషారు.ఈ కార్యక్రమంలో ఫిదా బాయ్స్ గ్రూప్ సభ్యులు అబ్దుల్ రహీం ఎంఐఎం పార్టీ 4వ వార్డు ఇంచార్జ్,మహమ్మద్ అంజద్, మహమ్మద్ జునైద్, ముహమ్మద్ జీషాన్, మహమ్మద్ సల్మాన్, మొహమ్మద్ ముజీబ్, మహమ్మద్ ఆఫీసర్,ఇమ్రాన్, బాసిత్,ఆర్షద్,షోయబ్, ఇర్ఫాన్,అజర్,సాజిద్, అజీమ్,అబ్దుల్ ఘణి, షేక్ జమీర్,మహమ్మద్ కలీం, అబ్దుల్ కరీం,మహమ్మద్ యూసుఫ్,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి





**కోరుట్ల,సెప్టెంబర్ 17(ప్రజా వాణి)** కోరుట్ల పట్టణం లోని ఐలాపూర్ రోడ్ లో గల వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మూడవ (చివరి)రోజు విశ్వకర్మ జయంతి సందర్భం గా.శాస్త్రోక్తంగా విశ్వకర్మ గాయత్రి హవనం పూర్ణాహుతి ఉద్వాసన అనంతరం.భగవానుడి ఉత్సవ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో. విశ్వకర్మ జయంతి సందర్భంగా తీర్థప్రసాద వితరణ అలాగే మధ్యాహ్నం మూడు గంటలకు స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పురావీధుల గుండా ఊరేగింపుగా శోభయాత్ర చేసి అనంతరం స్వామివారి నిమజ్జన చేయడం జరిగిందని అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్ తెలిపారు ఇట్టి కార్యక్రమంలో స్వర్ణకార సంఘ కుల బాంధవులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారని ఇట్టి కార్యక్రమంలో స్వర్ణకార సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీరాముల ప్రశాంత్ స్వర్ణకార సంఘ రాష్ట్ర నాయకులు పబ్బోజి లక్ష్మీనారాయణ మండలోజి రవి సభ్యులు ఇందూరి సత్యం తునికి భాస్కర్ బెజ్జారపు శ్రీనివాస్ శ్రీరాముల శ్రీనివాస్ గిన్నెల విద్యాసాగర్ బెజ్జారప అశోక్( బెజ్జారాపు శ్రీనివాస్ చింతలపేట ) వెగ్యారపు వెంకటాద్రి బెజ్జరపు జనార్ధన్ కాసారం శ్రీనివాస్ బెజ్జారపు రంజిత్ మండలి సురేష్ మూడో పెల్లి శ్రీనివాస్ బెజ్జారపు నాగరాజు.యువజన సంఘ అధ్యక్షుడు దురిశెట్టి కరుణాకర్ సంఘ సభ్యులు మరియు గోవిందమాంబ మహిళాలుసభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారుద

## పోషణ్ భీ,పడాయి భీ శిక్షణ కార్యక్రమం



**రాయికల్: సెప్టెంబర్17 (ప్రజావాణి):**రాయికల్ మండల ప్రజా కార్యాలయంలో పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు పోషణ్ అనే అంశంపైన రాయికల్ ఇటిక్యాల,అల్లీపూర్, తాటిపెల్లి అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు,బాలింతలు,పిల్లలకు సంపూర్ణ సమతుల పోషక ఆహారం,శ్యామ్-మామ్ పిల్లల యొక్క పోషణ మరియు వారి యొక్క పెరుగుదల పర్యవేక్షణ,ఎస్ ఎస్ ఎఫ్ పి లో భాగంగా పాటించాల్సిన టెన్ స్టెప్స్ మరియు సెప్టెంబర్ 2025 పోషణ మాసం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ అంగన్వాడీ కార్యకర్తలచే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపివో సనా సుల్తానా,సూపర్వైజర్లు పద్మావతి,రాధా,లావణ్య, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల హక్కుల సాధన కోసం బీసీ సేన పోరాడుతుంది

- షాబాద్ మండల అధ్యక్షుడు దయాకర్ చారి,ఉపాధ్యక్షులు వీరంపల్లి బాలరాజ్,యువజన విభాగం అధ్యక్షులు బండ అజయ్ కుమార్,మండల కార్యదర్శి బండ శివకుమార్.
- బొబ్బిలి గామ బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నిక.



**షాబాద్//సెప్టెంబర్ 17 (మన ప్రజా వాణి)**బీసీల హక్కుల సాధన కోసం బిసి సేన ముందుండి పోరాడుతుందని షాబాద్ మండల అధ్యక్షులు దయాకర్ చారి అన్నారు.బుధవారం మండల పరిధిలోని బొబ్బిలి గామా గ్రామంలో బిసి సేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిసి సేన జాతీయ అధ్యక్షుడు బర్క క్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీసీల హక్కుల సాధన కోసం పోరాట బిసి సేన అద్వర్యంలో కార్యక్రమాలను చేపడుతుందని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా బీసీ సేనతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాటల వరకే తప్ప ఆచరణలో ఏ మాత్రం అడుగు ముందుకు పడటం లేదని వారన్నారు.మండల అధ్యక్షులు దయాకర్ చారి మాట్లాడుతూ... ఎంతోమంది నాయకులకు రాజకీయ భవిష్యత్తును కల్పించిన బీసీలు వారికి కావాల్సిన హక్కులను కల్పించడంలో వెనుకంజ వేస్తున్నారని బీసీలుగా మనమందరం ఐక్యమత్యంగా బిసి సేనతో మన హక్కులను సాధించుకునేందుకు కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు. అనంతరం బొబ్బిలి గామా గ్రామంలో బిసి సేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ కమిటీ అధ్యక్షునిగా సిద్ధపురం శేఖర్,ఉపాధ్యక్షునిగా బంటు చంద్రయ్య ప్రధాన కార్యదర్శి. పరివేద బాలరాజు యోజన అధ్యక్షులు వడ్ల కిరణ్ చారి ఉపాధ్యక్షులు చాకలి వినోద్ కుమార్ సభ్యులు, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బీసీ సేన నాయకులు కడుమూరు ఆనంద్,మహేందర్, సత్యనారాయణ చారి, శ్రీశైలం, మాజీ ఎంపిటిసి మల్లేష్,భూషణ్ చారి,కళాకారుడు శివ,నర్సింలు, నితిన్,రమేష్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చిక్కిన తల్లాడ తాహ సిల్దార్ సహా మరో ఇద్దరు అరెస్ట్

- ఏసీబీ దాడులతో వణికిన ఖమ్మం రెవిన్యూ శాఖ...?
- సాదా బైనమాల నేపథ్యంలో అక్రమ వసూళ్ల పర్వం...?
- సాయంత్రం వేళలో జోరుగా జరుగుతున్న చీకటి వ్యవహారాలు...!



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలో ఏసీబీ దాడులు కొనసాగి సాక్షాత్తు తహసీల్దార్ వంకాయల సురేష్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ మాలోతు భాస్కర్ ధరణి ఆపరేటర్ రాథోడ్ ఏసీబీ వలలో చిక్కారు. ఓ రైతుకు చెందిన 10 కుంటల భూమికి హక్కులుకల్పించేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు లంచంగా నగదు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. కాగా తాహ సిల్దార్ నేరుగా డబ్బులు అందుకుంటున్న సందర్భంగా ఏసీబీ డి.ఎస్.పి వై రమేష్ చాకచక్యంగా వ్యవహరించి అదుపులోకి తీసుకున్నారు అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ధరణి ఆపరేటర్లను దాడి చేసి పట్టుకున్నారు. తల్లాడ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులతో సోషల్ మీడియా వేదికగా ప్రచారం విస్తృతంగా జరగటంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రెవిన్యూ శాఖలో ప్రకంపనలు సృష్టించాయి. ప్రధానంగా సాదా బైనమా అనుసరించి ఇటీవల రెవెన్యూ పనులు ముమ్మరంగా జరుగుతున్న వేళ కొన్ని కొన్నిచోట్ల సాయంత్రం వేళలో అక్రమ వసూళ్ల పర్వం కొనసాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది.

## రాజులు ఏలిన మందస లో కొత్త రకము భూ బాగోతం ఆడుతున్నారు...

- సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ భూమి ఆక్రమణలపై అధికారులు మౌనము ఎందుకో?
- రెవెన్యూ అధికారుల అండతో. అక్రమ సర్కార్ భూములు.
- సర్కార్ భూమి ఆక్రమణలు.జరిగాయని నిర్ధారించినట్టు తేలింది
- సమాచార హక్కు చట్టం కింద సమాచారము కోరినా సామాజిక వ్యక్తి అడిగిన ప్రశ్నకు నిజాలు వెలుగులోకి వచ్చాయి.










| S.No. | Survey No | Plot No | Extent(SqYards/Acres) | Notification Number | Notification Date | Other Reference | Holder Name |
|---|---|---|---|---|---|---|---|
| 101 | 110/2D | - | 0.82 | RC.NO.1807/2011/E1 | 21/07/2017 | DISTRICT COLLECTOR SRIKAKULAM | SCHOOL |
| 102 | 111/2A | - | 0.5 | RC.NO.1807/2011/E1 | 21/07/2017 | DISTRICT COLLECTOR SRIKAKULAM | SUB REGISTRAR OFFICE |
| 103 | 111/2C | - | 0.11 | RC.NO.1807/2011/E1 | 21/07/2017 | DISTRICT COLLECTOR SRIKAKULAM | MPDO |
| 104 | 112/1 | - | 1.07 | LR.IN.RC.L3/9569 | 07/05/2016 | DEPARTMENT OF ENDOWMENT AP | SRI VALLABHANARAYANA |
| 105 | 112/2 | - | 1.28 | LR.IN.RC.L3/9569 | 07/05/2016 | DEPARTMENT OF ENDOWMENT AP | SRI VALLABHANARAYANA |
| 106 | 112/3 | - | 1.12 | LR.IN.RC.L3/9569 | 07/05/2016 | DEPARTMENT OF ENDOWMENT AP | SRI VALLABHANARAYANA |
| 107 | 112/4 | - | 0.4 | RC.NO.1807/2011/E1 | 21/07/2017 | DISTRICT COLLECTOR SRIKAKULAM | ROAD |
| 108 | 113/10 | - | 1.2 | LR.IN.RC.L3/9569 | 07/05/2016 | DEPARTMENT OF ENDOWMENT AP | SRI VALLABHANARAYANA |
| 109 | 113/3 | - | 0.61 | RC.NO.1807/2011/E1 | 21/07/2017 | DISTRICT COLLECTOR SRIKAKULAM | SWLA COLONY SITE |
| 110 | 113/4 | - | 0.54 | RC.NO.1807/2011/E1 | 21/07/2017 | DISTRICT COLLECTOR SRIKAKULAM | SWLA COLONY SITE |
| 111 | 113/5 | - | 0.59 | RC.NO.1807/2011/E1 | 21/07/2017 | DISTRICT COLLECTOR SRIKAKULAM | SWLA COLONY SITE |
| 112 | 113/6 | - | 0.63 | RC.NO.1807/2011/E1 | 21/07/2017 | DISTRICT COLLECTOR SRIKAKULAM | SWLA COLONY SITE |
| 113 | 113/8 | - | 1.42 | RC.NO.1807/2011/E1 | 21/07/2017 | DISTRICT COLLECTOR SRIKAKULAM | SWLA COLONY SITE |
| 114 | 113/9 | - | 0.89 | RC.NO.1807/2011/E1 | 21/07/2017 | DISTRICT COLLECTOR SRIKAKULAM | SWLA COLONY SITE |
| 115 | 114 | - | 1.96 | RC.NO.1807/2011/E1 | 21/07/2017 | DISTRICT COLLECTOR SRIKAKULAM | ROAD |

Copyright © All rights reserved with Registration & Stamps Department, Government of Andhra Pradesh.





Rc No 650 /2024 A dt 25-11-2024 Tahsildar's Office, Mandasa

**Endorsement**

Sub: Right to Information Act 2005- Sri Durga Prasad Panigrahi S/o Kunja Bihari Panigrahi , New Street, Mandasa Village & Mandal has applied for Information – Report - submitted – Regarding.
Ref : 1. Application of Sri Durga Prasad panigrahi S/o Kunja Bihari Panigrahi, New Street Mandasa Village & Mandal dt 01-11-2024.

@@@@

It is informed that in the 1st reference cited that the following information is submitted as per records of in this office.

1 ) The criteria and norms to be followed to select a person for issuing house site patta.

A) The Applicant belongs to Below Poverty Line. He has not any House and house site in the State of AP and also he have not Ac 3.00 Wet Land or Ac 10.00 Dry Land.

2 ) The Name and Address of the persons who are issued house site pattas in survey Nos 112 and its sub Division survey numbers in Mandasa Village from the Year 2004 to 2024

A) As per available records of in this office , No one house site Patta was not issued in Sy No / Sub Division 112 of Mandasa Village from the Year 2004 to 2024

3) what span of time is to be given to the assignees of a house site to construct a house or else to resume (take back ) the same by the Government

A ) below 3 years

4) Is there any particular norm that the beneficiary of a house site Patta should be a native of Resident of the habitation village ,town or city where the house site is allotted

A) The beneficiary is residents in the same Mandal / Town / Village.

5) The F.M.B of survey Nos: 112 and 113 along with their Sub-division Survey numbers of Mandasa village.

A) The FMB of Sy No 112 & 113 xerox copies are attached in this letter.

6) Certified copies of Fair Adangal pertaining to Survey Nos: 112 and 113 of Mandasa Village.

A) Certified copies of Fair Adangal pertaining to Survey Nos: 112 and 113 Xerox copies are attached in this letter

7) Certified Copies of Possession certificates, if issued in favour of any person Survey Nos: 112 and 113 of Mandasa village (along with their Sub-division if any) from the year 2013 to till date.

A) This information is not available in this office

Yours faithfully
Tahsildar
Mandasa Mandal

To

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా లోని.మందస సర్కారు భూమిలో గ్యాస్ రెండేళ్లుగా కొత్త రకం భూ బాగోతం ఆడుతున్నారు.. రాజు పాలన చేసిన మందస మండలం లోనీ సోషల్ డిపార్ట్మెంట్ కు చెందిందన. సర్కార్ భూమి పై కొందరు ఆ భూమిని ఆక్రమణలు బాగోతం జరుగుతుంది.. ఇక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమణలకు సంబంధించి సామాజిక వ్యక్తి సమాచార హక్కు చట్టం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారితో సమాచారం మేరకు ప్రభుత్వం భూములు ఆక్రమణల్లో ఉన్నాయన్న అధికారులు తెలిపారు..

నకిలీ పట్టాలతో గృహ నిర్మాణాలు జరుగుతున్నాయి ?..
సర్కారు భూమిలో దర్జాగా ఆక్రమణలు ?
పాలకులు మారినా ఆగని సర్కార్ ల్యాండ్ ఆక్రమణలు ?
అధికారులు మౌనము వెనుక మామ్ముల్లే కారణమా?

ప్రభుత్వ భూమి ఆక్రమణలు యదేచ్ఛగా సాగుతున్నాయి .. నకిలీ పట్టాలుతో బహిరంగంగా పక్కా గృహాలు కట్టేస్తున్నారు .. ఈ వ్యవహారంలో అధికార,ప్రతిపక్ష పార్టీలు అండ తో బహిరంగా సర్కార్ భూమిలో ఆక్రమణలు బాగోతం నడుస్తుంది అని పలువురు వ్యక్తం చేస్తున్నారు..దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..శ్రీకాకుళం జిల్లా మందస మండల కేంద్రమైన మందస లో అత్యంత విలువైన సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు చెందిన ప్రభుత్వ స్థలం ను భూదందా ముఠా, పెత్తం దారులు సుమారు కొంత మంది కోట్లు విలువ చేసే స్థలాన్ని ఆక్రమించి నివాస గృహాలు, గోడౌన్లు నిర్మిస్తున్నారు. ఆక్రమణలు జరుగుతున్నా వీటిపై చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వ శాఖలు యంత్రాంగం చోద్యం చూస్తున్నాయని ఇక్కడ చర్చ నడుస్తుంది. భవన నిర్మాణాలకు, ఫీజు బులిటీ, అనుమతులకు లక్షల లక్ష్మి కటాక్షం బిగ్ బాస్ కనుసన్నలలోనే దర్జాగా భూకబ్జా. ఇటువంటి భూధందాకు పాలకులు, అధికారులు, ప్రోత్సహనికి అంతర్యం ఏమిటో అంత పట్టడం లేదనీ పలువురు అభిప్రాయాన్ని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మందస మండల కేంద్రంలో గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు ప్రభుత్వ సామాజిక అవసరాల కోసం ప్రభుత్వ నిధులు కేటాయించి కొనుగోలు చేసిన ఈ విలువైన ప్రభుత్వ స్థలం ఆక్రమణదారుల, పెత్తందారుల, చేతుల్లోకి వెళ్లిపోయింది. భవన సముదాయాలు కూడా శరవేగంతో సాగుతున్నాయి. 112 సర్వేనెంబర్ లో ఉన్న ఈ స్థలంకి ఆనుకుని దేవాదాయ శాఖకు చెందిన రట్టి వల్లభ నారాయణస్వామి ఆలయానికి చెందిన ఖాళీ స్థలం కూడా మిలితమై వుందనీ ఇక్కడ ప్రజా సంఘాలు అంటున్నాయి. ఆ స్థలం కూడా బాహటంగా ఆక్రమణలు జరుగుతున్నాయి. ఇక్కడ ఈ ఆలయానికి చెందిన స్థలం సుమారు మూడు ఎకరాలకు పైగా ఉంటుందని అంచనా. ఈ స్థలం కూడా ఇష్టారాజ్యం గా ఆక్రమణ లు జరుగుతున్నాయని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు కొనుగోలు చేసిన 112 సర్వే నెంబర్ లో గల స్థలము ఎండోమెంట్ శాఖకు చెందిన స్థలం ఒకే ప్రాంతము లో కలిసే ఉంటాయి. ఇటువంటి అత్యంత కోట్ల విలువైన ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మాణం జరపకూడదని ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేయవద్దని 2014 వ సంవత్సరం రాష్ట్రం లో సాగిన టిడిపి ప్రభుత్వ పాలనలో మాజీ మంత్రి గౌతు శివాజీ, గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అధికారంలో ఉన్నప్పుడు ఈ స్థలం ఆక్రమణకు గురికాకుండా అడ్డుకున్నారనీ సమాచారము .. ఇదే స్థలం ఎండోమెంట్ శాఖకు చెందిందంటూ ఆక్రమణలకు గురవుతుందంటూ గత 15 ఏళ్లుగా ఈ శాఖ వారు ఈ స్థలాలు ఆక్రమణ జరగకుండా అడ్డుకున్నారు. అలాగే రెవెన్యూ శాఖ వారు కూడా గతంలో ఈ స్థలం ఆక్రమణకు గురికాకుండా అడ్డుకున్నారు. ఈ స్థలం ఆక్రమణకు గురికాకుండా గతంలో కట్టడి జరిగి ప్రభుత్వ భూమి పరిరక్షణ కోసం కృషి జరిగింది. కానీ ప్రస్తుతం గత ఆరు నెలల నుంచి భవన నిర్మాణాలు ఏదేచ్చాగా జరుగుతున్నాయి. ఈ ఆక్రములపై ప్రభుత్వ శాఖలు చర్యలు తీసుకోకుండా ఆక్రమణలు జరిగేందుకు వెసులబాటు కల్పిస్తున్నారనేది ప్రజల్లో చర్చ జరుగుతుంది. ఇక్కడ జరుగుతున్న విచిత్రకరమైన అంశము పై ప్రజలు చర్చించుకుం టున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు ఏకం కావడంతో పాటు రాజకీయ జెండాలను, రాజకీయ సిద్ధాంతాలను పక్కకు పెట్టి భూదందా ముఠా మేస్త్రీలు చేతులు కలిపడం తో అధికార యంత్రాంగం బెదిరిపోయి వెనక్కి తగ్గే పరిస్థితి నెలకొందనీ పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.... ఈ రెండు రాజకీయ పార్టీలనేతలతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, తాజా మాజీ సర్పంచ్ లు కూడా వీరితో కలసి ఆక్రమణదారుల్లో భాగస్వామయ్యారనీ సమాచారము..సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ స్థలం రక్షక దారులే కబ్జా దారులుగా మారారు. ఈ భూకబ్జాలపై పాలకులు, అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నా రు. సరికదా రెవిన్యూ, గ్రామపంచాయతీ ఎండోమెంట్ శాఖలు కూడా పూర్తిగా పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనీ ఇక్కడే చర్చ జరుగుతుంది.భూదందాకు పాల్పడిన ఈ ఆక్రమణదారులు పై చర్యలు తీసుకోకుండా లంచాలు వారికి ముట్టజెప్పినట్లు బయట ప్రచారం జరుగుతుంది. నకిలీ పట్టాలుతో ఆక్రమణ...... ? ఈ స్థలంను ఆక్రమణదారులు రెవిన్యూ శాఖ ద్వారా పట్టాలు పొందలేదని, వారు చూపుతున్న ఇంటి స్థలాల పట్టాలు నకిలీవిగా బయట ప్రచారం జరుగుతుంది. ఈ ప్రచారం నకు బలం చేకూరే విదంగా మందస కు చెందిన ఒక వ్యక్తి సమాచార హక్కు చట్టం కింద స్థానిక రెవిన్యూ శాఖ కార్యాలయం కి నవంబర్ 1వ తేదీ 2024 సంవత్సరం దరఖాస్తు చేశారు. ఈ శాఖ మంజూరు చేసిన సమాచారం పరిశీలిస్తే ఈ స్థలాలకు సంబంధించిన ఇళ్ల స్థలాల పట్టాలు నకిలీవిగా నిర్ధారణ అవుతోంది. ఈ సర్వే నంబర్ 112 లో ఉన్న ఖాళీ స్థలంలో ఇల్లు స్థలాల పట్టాలు ఎవరికి 2004 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం వరకు మంజూరు చేయలేదని ఆ వ్యక్తికి రాతపూర్వకంగా రెవిన్యూ శాఖ కార్యాలయం సమాచారం అందజేసింది. దీంతో ఆక్రమణ భూదందా వ్యవహారంపై మరింత చర్చ జరుగుతుంది. రెవిన్యూ శాఖ కార్యాలయం దీనిపై స్పష్టమైన సమాధానం రాతపూర్వకంగా ఇవ్వడంతో ఆక్రమణదారులు రెవిన్యూ శాఖ కార్యాలయం ద్వారా నకిలీ పట్టాలు పొందినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ నకిలీ పట్టాల తోనే అక్రమ కట్టడాలు జరుగుతున్నాయా అన్న అనుమానం ను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ఎదురుగానే ఈ భవనాలు నిర్మాణాలు శరవేగంతో జరుగుతున్న తీరు పట్ల విమర్శలు వినవస్తున్నాయి.మరి ఈ ఆక్రమణల వెనుక బలియమైన బిగ్ బాస్ ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఆ శక్తులు ఎవరనేది బయటకు తెలియకుండా గోప్యంగా ఉండటం విశేషం. అధికారులు జోక్యం చేసుకొని ఇక్కడ జరుగుతున్న భూ బాగోతం ఆడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

ప్రభుత్వ భూమి ఆక్రమణలపై పోరాటము తప్పదు

ప్రభుత్వ భూమి ఆక్రమణలపై పోరాటము చేస్తామని ప్రజా సర్కార్ భూ రక్షణ కమిటీ సభ్యులు తెలిపారు..

మందస మండలం లో దేవాదాయ శాఖ కు చెందిన భూమిని కొందరు ఆక్రమణలు బాగోతం విన్నామనీ ఈ వ్యవరాహమ పై పోరాటము తప్పద అని సర్కార్ భూ రక్షణ కమిటీ సభ్యులు తెలిపారు.. ఏది ఏమైనా అక్కడ సర్కార్ భూమి ఆక్రమణలపై అధికారులు జోక్యం చేసుకొని నిజలాలను వెలుగు లోకి తేవాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..

## గ్యాస్ సిలిండర్ ధర పై అదనపు ధర పై అవినీతి లేకుండా చేశామన్నారు ..

- అదనపు బాదుడు చేస్తూన్న గ్యాస్ డెలివరి ఒప్పందం ఉద్యోగులు తీరు మారలేదు?,
- ఎక్కడ మారింది.. ఎప్పుడు మారిందో చెప్పాలంటున్న వినియోగ దారులు
- గ్యాస్ ఎజెన్సీల బండ పై తగ్గని అధిక ధరలు అక్రమ వసూళ్లు.
- కాశీబుగ్గ లోని గ్యాస్ ఏజెన్సీలు తామంతా నిజాయితీగా ఉన్నామంటున్నామని తెలిపారు.
- ఆయన ఆగని అదనపు గ్యాస్ అదనపు వసూళ్లు?
- గ్యాస్ అక్రమ వసూళ్లుకు వాహన డ్రైవర్లు అక్రమ దందా సాగుతుంది ..
- డోర్ డెలివరీ పేరుతో రోడ్డు మీద బండలు ఇస్తున్నారు ?.
- ఇక్కట్లు పడుతున్న వినియాగ దారులు..

**పలాస, ప్రజావాణి ప్రతినిధి :**ప్రభుత్వం నిబంధనలు అమలు చేయకుండా పలాస గ్యాస్ డెలివరీ పేరుతో అదనంగా వసూలు చేస్తూ సామాన్య వినియోగ దారురులను మోసము చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు .వాహన డ్రైవర్ అక్రమ అదనపు వసూళ్లు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తము చేస్తున్నారు .. ఉద్దానం లో ఇక్కడ గ్యాస్ సిలిండర్ డెలివరీ పేరుతో అదనంగా వసూలు చేస్తూ సామాన్య ప్రజలు మోసము చేస్తున్నారని ఆరోపణలు చేస్తూ న్నారు.బండపై 50 నుంచి 70 వరకు అదనంగా వసూలు చేయడము పై వినియోగదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.. అలాగే పలాస జంట పట్టణాల తో పాటూ మండలములోనిగ్రామాల్లో గ్యాస్ సిలిండర్ డోర్ డెలివరీ చేస్తున్న ఉద్యోగులు అక్రమ వసూళ్లు కు పాల్పడుతున్నారనీ వినియోగదారు లు వాపోతున్నారు.అలాగే డ్రైఫర్లు అక్రమంగా బండ పై అన్యాయంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.అదనపు బాదుడు కోసం యాజమాన్యం అనుమతి తమకు ఉందని గ్యాస్ వీధి డెలివరీ ఇచ్చే ఉద్యోగులు అంటున్నా రని వినియోదారులు వాపోతున్నారు .ఇక్కడ గ్యాస్ గ్యాస్ యజమానులు స్పందించి అసలు గ్యాస్ సిలిండర్ ధర ఎంత రేటు ఉందో తెలపాలని వినియోగ దారులు కోరుతున్నారు.ఈ సమస్య పై ఉన్నత అధికారులు నిబంధనలు పాటించాలే చేయాలని గ్యాస్ ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేయాలనికోరుతున్నారు..గ్యాస్ సిలిం డర్ బుక్ కోసము. అమలు చేస్తున్న ఓటీపీతో మరిన్ని అక్రమాలు



?ప్రభుత్వము గ్యాస్ సిలిండర్ బుక్ కోసము ఎర్పాటు చేసిన ఓటిపి విధానము వల్ల సామాన్య ప్రజల అమాయకత్వం వల్ల వినియాగా దారులు నుంచి కొత్త రకం మోసము చేస్తున్నారని పలువురు ఆరోపణలున్నాయి వ్యక్తం చేస్తున్నారు.గ్యాస్ సిలిండర్ ధర పై అదనపు బాదుడు చేస్తూ సామాన్య ప్రజలు ను దోచు కుంటు న్నారని బాధితులు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై సంబంధిత గ్యాస్ ఏజెన్సీలు వద్ద ప్రస్తావించగా డోర్ డెలివరీ పేరుతో రోడ్డు మీద బండలు ఇస్తున్నారనీ అలాగే అదిక ధరలు కూడా వాసులు చేస్తున్నారన్న ప్రశ్నకు వారు స్పందిస్తూ ఈ సమస్య తమ వద్దకు వచ్చిందని న్యాయం చేస్తామని వివరణ ఇచ్చారు..

# అఫ్గానిస్థాన్‌పై విజయం సాధించిన బంగ్లాదేశ్



ఆసియా కప్ 2025లో భాగంగా గ్రూప్-బిలో అఫ్గానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ గెలుపొందింది. 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో అఫ్గాన్ సరిగ్గా 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది.టాస్ గెలిచి బంగ్లాదేశ్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. బ్యాటర్లలో ఓపెనర్ తంజిద్ హసన్ తమీమ్ (52బీ 31 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీ చేశాడు. సైఫ్ హసన్ (30), తౌహిద్ హృదోయ్ (26), షమీమ్ హుస్సేన్ (11), జాకేర్ అలీ (12రి), నూరుల్ హసన్ (12రి), లిటన్ దాస్ (9) పరుగులు తీశారు. అఫ్గాన్ బౌలర్లలో రషీద్ ఖాన్, నూర్ అహ్మద్ తలో రెండు వికెట్లు, ఒమర్జాయ్ ఒక వికెట్ తీశారు.తర్వాత 155 పరుగుల టార్గెట్‌తో అఫ్గానిస్థాన్ బరిలోకి దిగింది. రహ్మానుల్లా గుర్బాజ్ (35బీ 31 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు), అజ్మతుల్లా ఒమర్జాయ్ (30బీ 16 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సులు), రషీద్ ఖాన్ (20బీ 11 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), గుల్బాదిన్ నైబ్ (16), నూర్ అహ్మద్ (14), మహ్మద్ నబీ (15) పరుగులు చేశారు. 146 పరగులకే అఫ్గాన్ ఆలౌటైంది. బంగ్లాదేశ్ బౌలర్లలో ముస్తాఫిజుర్ రెహ్మాన్ 3, నసూమ్ అహ్మద్, రిషద్ హొస్సేన్, తస్కిన్ అహ్మద్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తాజా విజయంతో బంగ్లాదేశ్ 4 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. అయితే బంగ్లా గ్రూప్ స్టేజ్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడేసింది. ఇక అఫ్గాన్ రెండు మ్యాచ్‌ల్లో ఒక విజయం, ఒక ఓటమితో 2 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. అఫ్గాన్ సూపర్ 3కు అర్హత సాధించాలంటే గురువారం శ్రీలంకతో జరిగే మ్యాచ్‌లో విజయం సాధించాల్సిందే. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ నెగ్గితే, బంగ్లా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అదే శ్రీలంక నెగ్గితే అఫ్గాన్ ఇంటి బాట పడుతుంది. తుది జట్లు బంగ్లాదేశ్- తాంజిద్ హసన్ తమీమ్, లిట్టన్ దాస్ (కెప్టెన్, వికెట్ కీపర్), సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, జాకర్ అలీ, షమీమ్ హొస్సేన్, నూరుల్ హసన్, నసుమ్ అహ్మద్, రిషాద్ హుస్సేన్, ముస్తాఫిజుర్ రెహమాన్, తస్కిన్ అహ్మద్ అఫ్గానిస్థాన్- సెడిఖుల్లా అటల్, రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, మొహమ్మద్ నబీ, గుల్బాదిన్ నైబ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, కరీం జనత్, రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, గజన్‌ఫర్, ఫజల్హాక్ ఫరూఖీ

## దుబాయిలో అమ్మాయి రూమ్‌కి వెళ్లిన
# హార్దిక్ పాండ్యా





టీమ్‌ఇండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి మరోసారి వార్తల్లో నిలిచాడు. హార్దిక్ కొత్త ప్రేమను కనుగొన్నట్లు మీడియాలో చర్చ జరుగుతోంది. అందుకు సంబంధించిన కొన్ని చిత్రాలు వైరల్ అయ్యాయి. అందులో అతను ఒక మోడల్‌తో ఉన్నాడని నమ్ముతారు. అతని ఎఫైర్ కారణంగా అతను చాలాసార్లు వార్తల్లో నిలిచాడు. ఇప్పుడు ఒక చిత్రాన్ని చూసిన తర్వాత, హార్దిక్ మోడల్ మహికా శర్మతో డేటింగ్ చేస్తున్నాడా అనే రూమర్లు వస్తున్నాయి.నిజానికి, హార్దిక్ గురించి ఈ పుకార్లు రెడ్డిట్ థ్రెడ్ తర్వాత ప్రారంభమయ్యాయి. అందులో ఒక వీడియోలో మహికా సెల్ఫీ నేపథ్యంలో ఒక వ్యక్తి, మసక ప్రతిబింబం కనిపించింది. ఇద్దరి మధ్య సంబంధం గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. హార్దిక్ ప్రస్తుతం ఆసియా కప్ 2025 కోసం టీమ్ ఇండియాతో దుబాయ్‌లో ఉన్నాడు. ఇద్దరూ ఇంకా తమ సంబంధాన్ని ధృవీకరిస్తూ లేదా తిరస్కరించి ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కానీ మహికా శర్మ ఎవరో మీకు తెలుసా మోడలింగ్, నటనలో తన కెరీర్‌ను ప్రారంభించడానికి ముందు మహికా శర్మ ఎకనామిక్స్, బిజినెస్‌లో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె తనిష్క్, వివో, యునిక్లో వంటి బ్రాండ్‌ల కోసం అనేక మ్యూజిక్ వీడియోలు, స్వతంత్ర చిత్రాలు, ప్రకటన ప్రచారాలలో కనిపించింది. ఆమె మనీష్ మల్హోత్రా, అనితా డోంగ్రే, తరుణ్ తహిలియాని వంటి అగ్రశ్రేణి భారతీయ డిజైనర్ల కోసం కూడా ర్యాంప్‌లో నడిచింది. 2024లో మహికాకు ఇండియన్ ఫ్యాషన్ అవార్డ్స్‌లో "మోడల్ ఆఫ్ ది ఇయర్ (న్యూ ఏజ్)" అవార్డు లభించింది. హార్దిక్ పాండ్యా గతంలో నటాషా స్టాంకోవిచ్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ ఇద్దరూ మే 2020లో వివాహం చేసుకున్నారు. ఫిబ్రవరి 2023లో హిందూ, క్రైస్తవ ఆచారాల ప్రకారం తిరిగి వివాహం చేసుకున్నారు. జూలై 2024లో, వారు విడిపోతున్నట్లు ధృవీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ తర్వాత హార్దిక్ పేరు జాస్మిన్ వాలియాతో లవ్ రూమర్లు వచ్చాయి. కానీ ఇప్పుడు ఇద్దరూ విడిపోయినట్లు తెలుస్తోంది. విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించిన హార్దిక్-నటాషా.. "4 సంవత్సరాలు కలిసి ఉన్న తర్వాత, హార్దిక్, నేను పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నాము. మేము మా వంతు ప్రయత్నం చేసాము. ఇది మా ఇద్దరికీ ఉత్తమమైన నిర్ణయం అని మేము నమ్ముతున్నాము. ఇది మాకు కష్టమైన నిర్ణయం, ఎందుకంటే మేము కలిసి చాలా ఆనందాన్ని, గౌరవాన్ని పంచుకున్నాము. ఒక కుటుంబాన్ని సృష్టించాము. అగస్త్యకు తల్లిదండ్రులుగా ఉండటం మాకు చాలా అదృష్టం. అతను మా ఇద్దరి జీవితాలకు కేంద్రంగా ఉంటాడు. అతని ఆనందానికి అవసరమైన ప్రతిదాన్ని మేము అతనికి ఇస్తాము" అని అన్నారు.

# ఒమన్‌తో మ్యాచ్‌కు టీమిండియాలో మార్పులు



డిఫెండింగ్ చాంపియన్ భారత్.. ఆసియాకప్ సూపర్-4లో ప్రవేశించిన ఏకైక జట్టుగా ఇప్పటివరకు నిలిచింది. ఇప్పటివరకు టోర్నీలో ఆడిన పాకిస్థాన్, యూఏఈపై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. యూఏఈపై తొమ్మిది వికెట్లతో, పాక్ పై ఏడు వికెట్లతో గెలిచి, టోర్నీలో తమ డామినెన్స్ ను చాటింది. ఈక్రమంలో టోర్నీ లీగ్ దశలో ఆఖరి మ్యాచ్ ను ఒమన్ తో ఈనెల 19న ఆడనుంది. ఈ క్రమంలో జట్టు ప్లేయింగ్ లెవన్ లో మార్పులు ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. అటు బ్యాటింగ్ తో పాటు ఇటు బౌలింగ్ లోనూ కొన్ని మార్పులు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ముఖ్యమైన మ్యాచ్ ల్లో మాత్రమే భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఒమన్ తో జరిగే మ్యాచ్ అంత అప్రధాన్యమైనది కావడంతో ఈ మ్యాచ్ లో తనుకు రెస్ట్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలా జరిగిన పక్షంలో అతని స్థానంలో ఫస్ట్ చాయిస్ పేసర్ గా అర్షదీప్ సింగ్ ఉంటాడనేది నిపుణలు అంచనా. ఇక ఈ మ్యాచ్ లో అర్షదీప్ ఆడితే, అరుదైన రికార్డును తను అందుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఈ ఫార్మాట్ లో 99 వికెట్లు తీసిన అర్షదీప్ మరో వికెట్ తీస్తే అంతర్జాతీయం వంద టీ20 వికెట్లు తీసిన ఏకైక భారత బౌలర్ గా రికార్డులకెక్కుతాడు. ఈ నేపథ్యంలో తను ఒమన్ పై ఈ ఘనత సాధించాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు. ఇక రెండు మ్యాచ్ ల్లోనూ భారత్ అద్భుత విజయాలు సాధించి, టైటిల్ ఫేవరెట్ పేరుకు న్యాయం చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఈ రెండు మ్యాచ్ ల్లో బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. అయితే సంజూ శాంసన్ స్థానంలో ఓపెనర్ గా ప్రమోషన్ పొందిన శుభమాన్ గిల్ ఆకట్టుకోలేక పోయాడు. రెండు ఇన్నింగ్స్ ల్లోనూ తను త్వరగా ఔటయ్యాడు. ఈ క్రమంలో ఈ మ్యాచ్ లో అతనికి రెస్ట్ ఇచ్చే అవకాశముంది. దీంతో ఓపెనర్ గా సంజూ బరిలోకి దిగే అవకాశముంది. అలాగే మరో బ్యాటర్ గా ఫినిషర్ రింకూ సింగ్ కు తుది జట్టులో ఆడే అవకాశముంది. అలాగే హార్దిక్ పాండ్యాకు కూడా రెస్ట్ ఇచ్చి, హర్షిత్ రాణాను ఆడించే అవకాశాలను తోసిపుచ్చలేం. ఇక సూపర్-4 షెడ్యూల్లో భాగంగా ఈనెల 21, 24, 26లలో లీగ్ మ్యాచ్ లు ఆడనుంది. ఇందులో కనీసం రెండు గెలిచినట్లయితే, ఫైనల్ కు చేరే అవకాశముంది. ఫైనల్ ఈనెల 28న జరుగుతుంది. ఇదే జరిగితే వారం వ్యవధిలో నాలుగు మ్యాచ్ లు ఆడాల్సి ఉండటంతో, ముందు జాగ్రత్తగా ఒమన్ తో మ్యాచ్ కు కొన్ని మార్పులు చేసే అవకాశముంది. ఇక ఆసియాకప్ ను రికార్డు స్థాయిలో ఎనిమిది సార్లు గెలిచిన భారత్.. తొమ్మిదోసారి కూడా కప్పును సొంతం చేసుకోవాలని పట్టుదలగా ఉంది.



# ఫైనల్‌కు నీరజ్ చోప్రా.. పాక్ ఆటగాడితో ఢీ!

వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత బల్లెం వీరుడు, గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా ఫైనల్ చేరాడు. బుధవారం టోక్యో నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో గ్రూప్-ఏలో బరిలోకి దిగిన నీరజ్ చోప్రా తొలి ప్రయత్నంలోనే ఈటెను 84.85 మీటర్ల దూరం విసిరి ఫైనల్‌కు అర్హత సాధించాడు. యూజిన్ వేదికగా జరిగిన 2022 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ గెలిచిన నీరజ్ చోప్రా.. 2023లో బుడపెస్ట్‌లో స్వర్ణం సాధించి సరికొత్త చరిత్రను సృష్టించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ గెలిచాడు. ఈ సారి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన నీరజ్ చోప్రాకు జర్మనీ, చెక్ రిపబ్లిక్ ఆటగాళ్లతో పాటు దాయాదీ పాకిస్థాన్ ప్లేయర్ అర్షద్ నదీమ్ నుంచి తీవ్ర పోటీ ఎదురు కానుంది. భారత్‌కే చెందిన సచిన్ యాదవ్‌తో కలిసి నీరజ్ చోప్రా గ్రూప్-ఏలో ఉండగా.. పాకిస్థాన్ ప్లేయర్ గ్రూప్-బీలో పోటీపడుతున్నాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఈటెను 84.50 మీటర్ల దూరం విసరాల్సి ఉంటుంది. రెండు గ్రూప్స్ నుంచి టాప్-12 మెంబర్స్ ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.ఈ టోర్నీలో నీరజ్ చోప్రా బంగారు పతకం సాధిస్తే.. అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో వరుసగా రెండు స్వర్ణాలు గెలిచిన మూడో జావెలిన్ త్రోయర్‌గా నిలిస్తాడు. గతంలో చెక్ లెజెండ్ జాన్ జీలెంజీ(1993, 1995), జర్మనీ ప్లేయర్ జోహన్నెస్ వెట్టెర్(2019, 2022) ఈ ఫీట్ సాధించారు. ప్రస్తుతం జాన్ జీలెంజీ నీరజ్

## ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా
# స్మృతి మంధాన



భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన మరోసారి ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో ఆమె హాఫ్ సెంచరీతో ఆమె సత్తా చాటింది. మంగళవారం విడుదలైన ఐసీసీ వన్డే మహిళల బ్యాటర్స్ ర్యాంకింగ్స్‌లో ఆమె తిరిగి నంబర్ వన్ స్థానాన్ని సంపాదించుకుంది. ముల్లన్‌పూర్‌లో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో మంధాన 63 బంతుల్లో 58 పరుగులు చేసింది. కానీ ఆమె ఇన్నింగ్స్ తన జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమైంది. ఆస్ట్రేలియా సులభంగా లక్ష్యాన్ని సాధించి 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. సెప్టెంబర్ 30న ప్రారంభమయ్యే మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌నకు ముందు ప్రపంచంలోనే నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచిన మంధాన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. తొలి వన్డేలో మంధాన అర్ధ సెంచరీతో ఏడు రేటింగ్ పాయింట్లు సంపాదించింది. దీంతో ఆమె ఇంగ్లాండ్‌కు చెందిన నాట్ స్కైవర్-బ్రంట్ కంటే నాలుగు పాయింట్లు ముందుకు వచ్చింది. ఆమె రెండవ స్థానానికి పడిపోయింది. మంధానకు 735 రేటింగ్ పాయింట్లు ఉండగా, స్కైవర్-బ్రంట్‌కు 731 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. మంధాన తొలిసారిగా 2019లో ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచింది.ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో 64 పరుగులు చేసిన ఓపెనర్ ప్రతీకా రావల్ నాలుగు స్థానాలు ఎగబాకి 42వ స్థానానికి చేరుకోగా, టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ హర్లీన్ డియోల్ 54 పరుగులతో 43వ స్థానానికి చేరుకుంది. ఆస్ట్రేలియా తరఫున, ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ బెత్ మూనీ 77 పరుగులతో అజేయంగా నిలిచి మూడు స్థానాలు ఎగబాకి ఐదవ స్థానానికి చేరుకోగా, అన్నాబెల్ సదర్లాండ్ (నాలుగు స్థానాలు ఎగబాకి), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (13 స్థానాలు ఎగబాకి) తమ జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచిన మ్యాచ్‌లో అర్ధ సెంచరీలు చేసిన తర్వాత సంయుక్తంగా 25వ స్థానానికి చేరుకున్నారు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ కిమ్ గార్త్, స్పిన్నర్ అలానా కింగ్ వన్డే బౌలింగ్

# రబాడాపై 3 నెలలు సస్పెన్షన్ చేసిన ఐసీసీ

అంతర్జాతీయ క్రికెట్‌లో మరోసారి డోపింగ్ వివాదం కలకలం సృష్టించింది. నెదర్లాండ్స్ ఫాస్ట్ బౌలర్ వివియన్ కింగ్మాపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మూడు నెలల నిషేధం విధించింది. డోపింగ్ టెస్ట్‌లో నిషేధిత పదార్థం వాడినట్లు తేలడంతో ఐసీసీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ సంవత్సరం మే 12న యూఏఈతో జరిగిన ఐసీసీ మెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ లీగ్ 2 వన్డే మ్యాచ్ అనంతరం నిర్వహించిన డోపింగ్ టెస్ట్‌లో కింగ్మా శాంపిల్‌లో బెంజోయ్లెకాగ్నిన్ అనే నిషేధిత పదార్థం ఉన్నట్లు గుర్తించారు. ఇది కొకైన్‌కు సంబంధించిన ఒక మెటాబోలైట్, ఐసీసీ యాంటీ-డోపింగ్ కోడ్ ప్రకారం దీనిని డోపింగ్ పదార్థంగా పరిగణిస్తారు. కింగ్మా తన తప్పును అంగీకరించినప్పటికీ, ఈ పదార్థాన్ని మ్యాచ్ సమయంలో కాకుండా వ్యక్తిగత సందర్భంలో ఉపయోగించినట్లు వివరించాడు. ఐసీసీ ఈ వివరణను పరిగణనలోకి తీసుకుని, అతనిపై ఆగస్టు 15, 2025 నుంచి మూడు నెలల నిషేధాన్ని ప్రకటించింది. అయితే, ఐసీసీ ఆమోదించిన చికిత్సా కార్యక్రమంలో పాల్గొని, విజయవంతంగా పూర్తి చేస్తే అతని నిషేధ కాలాన్ని ఒక నెలకు తగ్గించే అవకాశం కూడా ఉంది. ఐసీసీ నిబంధనల ప్రకారం, మే 12 తర్వాత కింగ్మా ఆడిన మ్యాచ్‌లలో అతని వ్యక్తిగత రికార్డులన్నీ రద్దు అవుతాయి.

# లిటిల్ హార్ట్‌కు మహేశ్ బాబు ఫిదా

## సింజిత్...ఫోన్ ఆఫ్ చేయొద్దంటూ..పోస్ట్

చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది లిటిల్ హార్ట్స్ ఇప్పటికే ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెట్టారు. తాజాగా టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఈ నవ్వుల రైడ్‌కు ఫిదా అయ్యారు. చిత్రబృందాన్ని అభినందిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సంగీత దర్శకుడు సింజిత్‌ను ఉద్దేశిస్తూ ఫన్నీ కామెంట్ చేశారు. లిటిల్ హార్ట్స్.. ఆద్యంతం సరదాగా సాగే వినోదభరితమైన సినిమా. నటీనటు-లందరూ కొత్తవారే అయినా చాలా బాగా నటించారు. అద్భుతమైన నవ్వుల రైడ్ ఈ చిత్రం. సింజిత్ నువ్వు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఎక్కడికీ వెళ్లొద్దు బ్రదర్.. ఎందుకంటే నువ్వు కొన్నిరోజుల్లో చాలా బిజీగా మారిపోతావ్ అని అన్నారు. దీంతో పాటు చిత్రబృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహేశ్ పోస్ట్ వైరల్ అవుతోంది. మహేశ్ ప్రత్యేకించి సంగీత దర్శకుడిని అలా అనడానికి కారణముంది. ఇటీవల సింజిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను మహేశ్‌కు వీరాభిమానినని చెప్పారు. మహేశ్ 'లిటిల్ హార్ట్స్' గురించి పోస్ట్ పెడితే తన ఆనందానికి హద్దులు ఉండవన్నారు. ఆ ఆనందంలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని వారం రోజులు ఎటైనా వెళ్లిపోతానన్నారు. అందుకే మహేశ్ తన పోస్ట్‌లో ప్రత్యేకంగా సింజిత్‌ను ఉద్దేశించి మాట్లాడినట్లు- తెలుస్తోంది.



# మోడీ జీవితంపై బయోపిక్

## నటుడు ఉన్ని ముకుందన్ పోస్ట్






మలయాళం సినీ నటుడు ఉన్ని ముకుందన్.. ప్రధాని మోదీ పాత్రను పోషించనున్నారు. మోదీపై తీస్తున్న బయోపిక్‌లో అతను మోడీ రోల్ ప్లే చేయనున్నారు. అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఈ ఫిల్మ్‌కు మా వందే అని టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీల్లో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ప్రఖ్యాత ఫిల్మ్‌మేకర్ క్రాంతి కుమార్ సీహెచ్ ఈ సినిమాను డైరెక్ట్ చేయనున్నారు.ప్రధాని మోదీ పాత్రలో నటించనున్నానని, ఈ విషయాన్ని పంచుకునేందుకు సంతోషిస్తున్నానని, మా వందే -టైటిల్‌తో ఆ ఫిల్మ్ రిలీజ్ కానున్నదని నటుడు ఉన్ని ముకుందన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ 75వ జన్మదినోత్సవం సంధ్భంగా ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదని ఆ ఫిల్మ్‌కు ట్యాగ్‌లైన్ ఇచ్చారు. అహ్మద్‌బాద్‌లోనే పెరిగానని, తన చిన్నతనంలో మోదీని సీఎంగా చూశానని, ఆ తర్వాత 2023 ఏప్రిల్‌లో ఆయన్ను వ్యక్తిగతంగా కలుసుకున్నానని, ఆ సమయంలో మోదీపై తనకు ప్రత్యేక అభిమానం కలిగినట్లు- ముకుందన్ తెలిపారు. ఓ నటుడిగా ప్రధాని మోదీ పాత్రను పోషించడం పట్ల సంతోషంగా ఫీలవుతున్నానని, ఇది చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందన్నారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితం అసాధారణంగా సాగిందని, అయితే తాము తీయబోయే సినిమాలో మోదీని మరో కోణంలో చూపిస్తామని, తన మాతృమూర్తితో ఉన్న అనుబంధాన్ని ఆ ఫిల్మ్‌లో ఎక్కువగా ఫోకస్ చేయనున్నట్లు- నటుడు ఉన్ని ముకుందన్ తెలిపారు. ఎవరి ముందు తలవంచవద్దు అని గుజరాతీలో మోదీ చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. ప్రధాన భాషల్లో మా వందే సినిమాను తీస్తామని, ఆ తర్వాత దాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌చేయనున్నట్లు- ఆయన చెప్పారు. మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనకు విషెస్ తెలిపారు.

# బాలీవుడ్ కు వెళ్లడానికి కారణమదే!



కీర్తి సురేష్.. సౌత్ స్టార్ హీరోయిన్ గా వరుస పెట్టి సినిమాలు చేసిన అమ్మడు ఓ వైపు హీరోయిన్ గా కమర్షియల్ మూవీస్ చేస్తూనే మరోవైపు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో కూడా ఆడియన్స్ ను మెప్పిస్తూ వస్తున్నారు. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్నప్పటి ఫ్రెండ్ ఆంటోనీని పెళ్లి చేసుకున్నారు కీర్తి. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ చేయనున్నట్టు కీర్తి ఇప్పటికే చెప్పారు.

అయితే కీర్తి చెప్పడమైతే చెప్పారు కానీ పెళ్లి తర్వాత అమ్మడు కొత్త సినిమా సైన్ చేయడానికి చాలానే టైమ్ తీసుకున్నారు. కీర్తి ఆల్రెడీ పెళ్లికి ముందు కమిట్ అయిన సినిమాలు రిలీజ్ అవుతున్నాయి తప్పించి ఇంతకుముందులా వరుస పెట్టి సినిమాలనైతే లైన్ లో పెట్టడం లేదు. రీసెంట్ గా మిస్కిన్ తో కలిసి చేయబోయే సినిమాను తప్పించి మరో సినిమాను అనౌన్స్ చేయలేదు కీర్తి.

దీంతో కీర్తి కెరీర్ లో స్పీడు తగ్గించారా లేక పెళ్లి తర్వాత అమ్మడికి అవకాశాలు రావడం లేదా అనుమానాలు అందరిలోనూ ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సినిమాల గురించి, నెక్ట్స్ చేయబోయే మూవీస్ గురించి మాట్లాడారు కీర్తి సురేష్. ఇండస్ట్రీలో తాను ఇంకా చాలా జర్నీ చేయాల్సి ఉందని, అందుకే తొందరపడి సినిమాలు చేయడం లేదని తెలిపారు.ఓ వైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనా ప్రాధాన్యమున్న సినిమాలు చేసేలా కెరీర్ ను ప్లాన్ చేసుకుంటున్నానని, బాలీవుడ్ లో చేసిన బేబీ జాన్ తన కెరీర్లోనే కొత్త ఛాప్టర్ అని, తనను ఛాలెంజ్ చేసే క్యారెక్టర్లు, కొత్త కథల కోసం మాత్రమే తాను బాలీవుడ్ కు వెళ్లానని, అక్కడ వర్క్, కల్చర్ చాలా కొత్తగా ఉన్నాయని, అవన్నీ తెలుసుకుంటూ కెరీర్లో కొత్త విషయాలను నేర్చుకుంటున్నానని, ఈ జర్నీని చాలా ఎంజాయ్ చేస్తున్నా అని కీర్తి పేర్కొన్నారు.

# అమరావతిలో ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న మంచు లక్ష్మి



నటి, నిర్మాత మంచు లక్ష్మి తన సేవా కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించారు. 'టీచ్ ఫర్ చేంజ్' అనే తన స్వచ్ఛంద సంస్థ ద్వారా తాజాగా అమరావతి పరిధిలోని పది ప్రభుత్వ పాఠశాలలను ఆమె దత్తత తీసుకున్నారు. ఇటీవల తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో పది పాఠశాలలను దత్తత తీసుకున్నామని గుర్తుచేసిన మంచు లక్ష్మి, ఇప్పుడు అమరావతిలో ఈ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమ సంస్థతో పాటు మరికొందరు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. దత్తత తీసుకున్న పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. "పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే మా లక్ష్యం. పాఠశాలలకు ఏం కావాలో అవన్నీ మేం సమకూరుస్తాం" అని ఆమె పేర్కొన్నారు.తమ సేవలు కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాలేదని, ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామని మంచు లక్ష్మి

# టాలెంట్ ఉంటే అవకాశం అదే వస్తుంది

## ఎవరైనా హీరోలు కావచ్చన్న మంచు మనోజ్

ఇండస్ట్రీలో రాణించాలనే తపన ఉంటే ఎవరైనా హీరోలు కావొచ్చని నటుడు మంచు మనోజ్ అభిప్రాయపడ్డారు. ఇటీవల ఆయన కీలక పాత్రలో నటించిన మిరాయ్ చిత్రం భారీ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత మా అమ్మ నన్ను హత్తుకొని భావోద్వేగానికి గురైంది. నేను పోషించిన మహావీర్ లామా పాత్రపై ఆమెకు ఎంతో గర్వంగా అనిపించింది. అలాగే మా అక్క కూడా నాకు ప్రశంసలు అందించింది. కుటుంబసభ్యులతో కలిసి ఈ సినిమా చూడటం నాకు ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం అని మనోజ్ తెలిపారు. అభిమానుల మద్దతు గురించి మాట్లాడుతూ, నేను విజయం సాధించాలని నా అభిమానులు కోరుతున్నారు. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. ఇప్పుడు నాకు ఇంత పెద్ద కుటుంబం ఉందని గర్వంగా చెప్పగలను అన్నారు. నిర్మాత విశ్వప్రసాద్ గురించి ప్రస్తావిస్తూ, ఇండస్ట్రీలో ఇలాంటి నిర్మాతలు చాలా అరుదు. రాజీపడకుండా సినిమాలు చేస్తున్నారు అని ప్రశంసించారు. మోహన్ బాబు కొడుకు, చిరంజీవి కొడుకు మాత్రమే కాదు, ఎవరైనా హీరో కావచ్చు. మౌళీ, నీ సినిమాలో ఎప్పుడైనా విలన్ పాత్ర ఉంటే నేను చేస్తాను. ఆ తర్వాత మా మిరాయ్ సంచలనం సృష్టిస్తోంది. అలాగే కిష్కింధపూరి కూడా విజయాన్ని అందుకుంది. ఒకేసారి రెండు సినిమాలు హిట్ అవ్వగలవని నిరూపించాం అన్నారు. అలాగే రానున్న ఓజీ గురించి మాట్లాడుతూ, ఈ నెల తెలుగు సినిమా ఇండస్ట్రీకి మర్చిపోలేనిది. పవన్ కళ్యాణ్ గారి ఓజీ కొత్త రికార్డులు సృష్టిస్తుంది అని మనోజ్ ధైర్యంగా చెప్పుకొచ్చారు.





# ఓజి కంప్లీట్ యాక్షన్ మూవీ కాదు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా టాలీవుడ్ యంగ్ టాలెంట్ సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా ఓజి. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్. అనౌన్స్‌మెంట్ నుంచే ఓజి పై అందరికీ మంచి అంచనాలున్నాయి. ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను మొదలుపెట్టింది. ఓజిలో యాక్షన్ ను మించి ఫ్యామిలీ డ్రామా ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన హీరోయిన్ ప్రియాంక, సినిమా గురించి, పవన్ తో స్క్రీన్ షేర్ చేసుకున్న అనుభవం గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించారు. ఇదిలా ఉంటే ఓజి సినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచే ఇదొక స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ డ్రామా అని ఎంతో హైప్ ఇచ్చుకుంటూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఓజి సినిమా కేవలం గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా మాత్రమే కాదని, ఇందులో యాక్షన్ ను మించి ఫ్యామిలీ డ్రామా ఉంటుందని చెప్పి అందరికీ షాకిచ్చారు. పవన్ కళ్యాణ్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం నా అదృష్టం ఫ్యామిలీ డ్రామా చుట్టూ యాక్షన్ ఓ పార్ట్ లా ఉంటుంది తప్పించి, ఓజి కంప్లీట్ యాక్షన్ డ్రామా కాదని ప్రియాంక చెప్పారు. సినిమాలో ఓజాస్ లైఫ్ ను మలుపు తిప్పే కణ్మణి పాత్రలో కనిపిస్తానని చెప్పిన ప్రియాంక, ఇప్పటివరకు తాను చేసిన పాత్రల్లో ఈ క్యారెక్టర్ తనకెంతో స్పెషల్ అని, పవన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే ఛాన్స్ రావడం ప్రతీ రోజూ అదృష్టంగానే భావిస్తానని ఆమె చెప్పారు.